ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:/2023/87888

**పాత్రికేయులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -132 | పేజీలు - 8 | వెల ₹03/- | శనివారం 29 ఆగస్టు 2026

# నియోజకవర్గాల విజన్ ప్లాన్..

## పనితీరుకు అదే ప్రామాణికం: సీఎం చంద్రబాబు



- ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- ప్రజాప్రతినిధులు నిరంతరం సమీక్షలు జరుపుతూ ప్రజలకు జవాబుదారీగా ఉండాలని ఆదేశం
- అన్ని స్థాయిల్లో పొలిటికల్ గవర్నెన్స్, ప్రజా భాగస్వామ్యంతోనే మెరుగైన ఫలితాలు
- టెక్నాలజీని వాడుకుంటూ వినూత్నంగా ఆలోచించాలని సూచన
- రాష్ట్ర విజన్ ప్లాన్ యూనిట్‌కు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని వెల్లడి



**అమరావతి,ఆగస్టు 28( రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపడం, పేదరిక రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'స్వర్ణ నియోజకవర్గం విజన్ యాక్షన్ ప్లాన్' పనితీరుకు ప్రామాణికంగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ ప్రణాళిక అమలులో ప్రజాప్రతినిధులు, అధికారులు కీలక పాత్ర పోషించాలని, ప్రజల భాగస్వామ్యంతోనే అద్భుత ఫలితాలు సాధించగలమని ఆయన దిశానిర్దేశం చేశారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లపై ముఖ్యమంత్రి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లతో పాటు యంగ్ ప్రొఫెషనల్స్, నాలెడ్జ్ పార్ట్‌నర్స్‌తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు.**మిగతా 2లో...**

# పొంచి ఉన్న మరో వరద ముప్పు

## నేపాల్‌లో 547కు చేరిన మృతులు



**ఖాట్మండు :ఆగస్టు 28( రిపబ్లిక్ న్యూస్)**
నేపాల్‌లో పెను విషాదాన్ని మిగిల్చిన వరదలలో మరణించిన వారి సంఖ్య శుక్రవారం 547కు చేరింది. సహాయ కార్యక్రమాలు కొనసాగు తుండడంతో శిథిలాల నుంచి మరిన్ని మృతదేహాలు బయటపడుతున్నాయి. భొటెకోషి నది ప్రాంతంలో నీటి మట్టం పెరుగుతుండడంతో మరోసారి వరద ముప్పు పొంచి ఉన్నదన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. రెండు రోజుల క్రితం ఆకస్మికంగా ముంచుకొచ్చిన వరదలతో తీవ్ర నష్టం వాటిల్లిన ప్రదేశంలో నీటి మట్టాలు పెరుగుతున్నాయని, దీంతో ఆ ప్రాంతంలో మళ్లీ వరదలు సంభవించే అవకాశం ఉన్నదని **మిగతా 2లో...**

# రక్షణ రంగంలో మరో ముందడుగు

## అమెరికాతో రక్షణ శాఖ జావెలిన్ కొనుగోళ్లు

**న్యూఢిల్లీ,ఆగస్టు 28( రిపబ్లిక్ న్యూస్)**
భారత్ - అమెరికా రక్షణ రంగంలో మరో ముందడుగు పడింది. యుఎస్ నుంచి 'జావెలిన్' యాంటీ ట్యాంక్ క్షిపణుల కొనుగోలుకు ఇరు దేశాల అధికారులు ఒప్పందం చేసుకున్నారు. ఈ మేరకు అమెరికా ఫారిన్ మిలిటరీ సేల్స్ **మిగతా 2లో...**



# స్థానిక ఎన్నికలకు జనసేన సన్నద్ధం

## పొత్తు ధర్మం ఆధారంగా ఎన్నికల్లో పోటీ

## విధివిధానాలపై 14మందితో జనసేన కమిటీ



**అమరావతి,ఆగస్టు 28( రిపబ్లిక్ న్యూస్)**
స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన సన్నద్ధమవుతోంది. ఈక్రమంలోనే విధివిధానాల రూపకల్పనపై 14 మంది సభ్యులతో ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికలపై తొలి సమావేశం శుక్రవారం మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో జరిగింది.**మిగతా 2లో...**




# చరిత్ర సృష్టించిన ప్రజ్ఞానంద

## గ్రాండ్ చెస్ టూర్ టైటిల్ కైవసం

**సెయింట్ లూయిస్: ఆగస్టు 28( రిపబ్లిక్ న్యూస్)**
భారత యువ గ్రాండ్‌మాస్టర్ రమేష్‌బాబు ప్రజ్ఞానంద చెస్‌లో అంచనాలకు మించి రాణిస్తున్నాడు. అమెరికా వేదికగా జరుగుతున్న గ్రాండ్ చెస్ టూర్ టైటిల్ కైవసం చేసుకొని ఈ టైటిల్ సాధించిన తొలి భారతీయ గ్రాండ్‌మాస్టర్‌గా చరిత్ర సృష్టించాడు. గ్రాండ్ ఫైనల్‌లో అమెరికాకే చెందిన ఫాబియానో **మిగతా 2లో...**

# బిసి, ఇబిసి విద్యార్థులకు చేయూత

## విదేశీ విద్యకోసం తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సాయం

## సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు దరఖాస్తులను స్వీకరణ

**హైదరాబాద్,ఆగస్టు 28( రిపబ్లిక్ న్యూస్)**
విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే బీసీ, ఈబీసీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. మహాత్మా జ్యోతిబా ఫూలే ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ విడతలో మొత్తం 350 మంది విద్యార్థులను ఎంపిక చేయనున్నారు**మిగతా 2లో...**



# 2047 నాటికి 50 శాతం పచ్చదనమే లక్ష్యం

## గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ గా నాగబాబు బాధ్యతలు

- మంగళగిరిలోని అరణ్యభవన్ లో బాధ్యతలు స్వీకరించిన నాగబాబు
- కేబినెట్ హోదాతో గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ పదవి
- బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న నాగబాబు అర్ధాంగి పద్మజ




2లో.

# తెలంగాణలో అంగన్‌వాడీ ఉద్యోగాల జాతర..

## ఇంటర్ అర్హతతో 15,982 పోస్టుల భర్తీ

- సెప్టెంబర్ నాటికి నియామకాలు పూర్తి చేయాలని ప్రభుత్వ ఆదేశం
- ఇంటర్ పాసైన వారు అర్హులు, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థుల ఎంపిక
- ఎంపికలో ఇంటర్ మార్కులకు 70 శాతం వెయిటేజీ
- రెండు జోన్ల పరిధిలో టీచర్లు, ఆయాల పోస్టుల భర్తీ

**హైదరాబాద్,ఆగస్టు 28( రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని నిరుద్యోగులకు శుభవార్త చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న భారీ సంఖ్యలో పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు మొత్తం 15,982 పోస్టులను సెప్టెంబర్ నెలలోగా భర్తీ చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం,**మిగతా 2లో...**





# డిఎస్సీపై చర్చకు సిద్ధమన్నా జవాబేదీ

2లో.

- మంత్రి లోకేశ్ మరోమారు విమర్శలు
- పదోసారి సవాల్ చేస్తున్నా.. డేట్-టైమ్-ప్లేస్ ఫిక్స్ చెయ్ జగన్.. చర్చకు నేను రెడీ
- ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమన్వయ సమావేశంలో లోకేశ్
- ఏపీపీఎస్సీ, డీఎస్సీకి తేడా తెలియని అజ్ఞాని జగన్ అని విమర్శ
- సార్వత్రిక ఎన్నికల కన్నా 2 శాతం ఎక్కువ ఓట్లతో స్థానిక ఎన్నికల్లో గెలుస్తామన్న ధీమా

# పొంచి ఉన్న మరో వరద ముప్పు

**మొదటిపేజీ తరువాయి**

నేషనల్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎన్‌డీఆరఆరఎంఏ) తెలిపింది. బుధవారం వరదలు సంభవించిన ప్రాంతంలోనే బురదతో కూడిన నీటి మట్టం పెరిగిందని, కాబట్టి ఆ ప్రదేశాన్ని మరోసారి వరద నీరు ముంచెత్తవచ్చునని హెచ్చరించింది.

**భారత పర్యాటకులను కలిసిన రాయబారి**

వరదల కారణంగా హిమాలయ ప్రాంతాల నుంచి ఖాళీ చేయించిన భార తీయ పర్యాటకులను నేపాల్‌లోని భారత రాయబారి శ్రీవాత్సవ శుక్రవారం కలుసు కున్నారు. ఇండిగో విమానంలో ఖాట్మండు నుంచి భారత్‌కు బయలుదేరిన పర్యాటకులకు ఆయన త్రిభువన్ అంతర్జా తీయ విమానాశ్రయంలో వీడ్కోలు పలి కారు. ఇదిలావుండగా టిబెట్‌లోని చైనా  నేపాల్ సరిహద్దులో సంభవించిన వరదల్లో ఐదుగురు చనిపోయారని, 260 మంది విదేశీయులు సహా 558 మంది జాడ తెలియడం లేదని చైనా తెలిపింది. కాగా విపత్తు సహాయ నిధికి నెల జీతం విరాళంగా అందించాలని నేపాల్ ప్రధాని బాలేంద్ర షా, ఆయన క్యాబినెట్ సహచరులు నిర్ణయించారు. శుక్రవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారని ఖాట్మండు పోస్ట్ పత్రిక తెలియజేసింది. ఆకస్మిక వరదలలో నష్టపోయిన వ్యక్తులు, వ్యాపారుల కోసం సహాయ, ఆర్థిక, పునరావాస ప్యాకేజీని రూపొందించాలని ఆర్థిక మంత్రిత్వ శాఖను క్యాబినెట్ ఆదేశించింది.

# చరిత్ర సృష్టించిన ప్రజ్ఞానంద

**మొదటిపేజీ తరువాయి**

కారౌనాను ఓడించాడు. ఆరంభంలో వెనుకబడ్డ ప్రజ్ఞానంద.. ఆ తర్వాత అద్భుతంగా పుంజుకున్నాడు. చివరకు 15-13 స్కోరుతో ఫాబియానోపై విజయం సాధించాడు. జీసీటీ టైటిల్‌ను ప్రజ్ఞానంద గెలవడం ఇదే తొలిసారి. ఈ గెలుపుతో ప్రజ్ఞానందకు రెండు లక్షల డాలర్ల ప్రైజ్‌మనీ దక్కింది. చివరి రోజు ఆరు పాయింట్ల లోటుతో ఉన్న ప్రజ్ఞానంద .. కారౌనాతో జరిగిన రెండు ర్యాపిడ్ గేమ్స్‌లో విజయం సాధించాడు. ఇక ఆ తర్వాత బ్లిట్జ్ సెక్షన్‌లోనూ అద్భుత ప్రదర్శన ఇచ్చి 15-13తో టైటిల్ గెలుచుకున్నాడు. తొలి క్లాసికల్ గేమ్‌లో ప్రజ్ఞా ఓడిపోయాడు. 6-0 తేడాతో ఆ గేమ్‌లో పరాజయాన్ని చూవి చూశాడు. ఆ తర్వాత రెండో క్లాసికల్ గేమ్‌ను అతను డ్రా చేసుకున్నాడు. 3-3 పాయింట్లతో ఆ గేమ్ డ్రా అయ్యింది. అయితే ఆఖరి రోజు 6 పాయింట్ల అడ్వాంటేజ్‌తో అమెరికా ప్లేయర్ ముందున్నాడు. కానీ ర్యాపిడ్ గేమ్స్‌తో ప్రజ్ఞా మొత్తం మార్చేశాడు.

**కాంటినెంటల్ ఛాంపియన్ సరయు:**భారత సంతతికి చెందిన చిన్నారి సరయు తలపనేని అంతర్జాతీయ చెస్‌లో అరుదైన ఘనత సాధించింది. కొలంబియాలోని మెడెలిన్‌లో జరిగిన క్లాసికల్ చెస్ పాన్-అమెరికన్ పోటీల్లో 9కి 9 పాయింట్లు సాధించి కాంటినెంటల్ ఛాంపియన్‌గా నిలిచింది. వారం రోజుల పాటు జరిగిన ఈ పోటీల్లో సరయు తొమ్మిది రౌండ్లు ఆడింది. ఉత్తర, దక్షిణ, మధ్య అమెరికాలకు చెందిన ఏడు దేశాల క్రీడాకారులతో తలపడింది. ఒక్క గేమ్‌లోనూ ఓటమి లేకుండా పర్ఫెక్ట్ స్కోర్‌తో టైటిల్ సొంతం చేసుకుంది. ఈ విజయంతో అమెరికా తరఫున పాల్గొన్న అతి పిన్న వయస్కులైన బాలికల్లో ఒకరిగా గుర్తింపు పొందింది. అలాగే ఈ ఏడాది చివర్లో జరిగే యూత్ చెస్ వరల్డ్ కప్‌లో అమెరికాస్ తరఫున ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కించుకుంది. ఫిడే విమెన్ క్యాండిడేట్ మాస్టర్ టైటిల్‌కు అవసరమైన అర్హతను తాత్కాలికంగా సాధించిన అతి పిన్న వయస్కుల్లోనూ సరయు ఒకరిగా నిలిచింది.

# రక్షణ రంగంలో మరో ముందడుగు

**మొదటిపేజీ తరువాయి**

ప్రక్రియ ద్వారా లెటర్ ఆఫ్ ఆఫర్ అండ్ యాక్సెప్టెన్స్‌పై భారత అధికారులు సంతకం చేశారు. 'జావెలిన్' డీల్‌తో ఇరుదేశాల మధ్య సరికొత్త అధ్యాయం మొదలైందని అమెరికా రాయబారి సెర్గియో గోర్ తెలిపారు. భారత్‌లో జావెలిన్ క్షిపణుల సంయుక్త ఉత్పత్తికి మార్గం సుగమం అయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. క్షిపణులను ప్రయోగించిన తర్వాత మళ్లీ గైడ్ చేయక్కర్లేని 'ఫైర్ అండ్ పర్గెట్' ఆటోమేటిక్ టెక్నాలజీతో జావెలిన్ మిస్సైళ్లు పనిచేస్తాయని వివరించారు. శత్రు దేశాల ట్యాంకులు, బంకర్లకు చెక్ పెట్టేలా భయానక  టెక్నాలజీ అందుబాటులోకి వస్తుందని చెప్పుకొచ్చారు. చైనా, పాకిస్థాన్ సరిహద్దుల్లో శత్రువుల ట్యాంకులు, బంకర్లు, సాయుధ వాహనాలను ధ్వంసం చేయడంలో ఈ ఆయుధాలు కీలక పాత్ర పోషిస్తాయని అమెరికా రాయబారి సెర్గియో గోర్ పేర్కొన్నారు.

# బిసి, ఇబిసి విద్యార్థులకు చేయూత

**.మొదటిపేజీ తరువాయి**

ఇందులో 250 మంది బీసీ విద్యార్థులు, 100 మంది ఈబీసీ విద్యార్థులకు అవకాశం కల్పించనున్నారు. సెప్టెంబర్ 1 నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. అర్హత కలిగిన విద్యార్థులు నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. దరఖాస్తులను తెలంగాణ ఈ-పాస్ వెబ్‌సైట్ ద్వారా సమర్పించాల్సి ఉంటుంది. ఈ పథకం ద్వారా విదేశాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్, పీహెచ్‌డీ వంటి ఉన్నత విద్యా కోర్సులను అభ్యసించేందుకు అర్హులైన విద్యార్థులకు అవకాశం లభిస్తుంది. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే విద్యార్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.5 లక్షల్లోపు ఉండాలి. దరఖాస్తుదారుల వయస్సు 35 సంవత్సరాల్లోపు ఉండాలి.విద్యార్థులు తమ గ్రాడ్యుయేషన్‌లో కనీసం 60 శాతం మార్కులు సాధించి ఉండాలి. జిఆర్ఇ, జిమాట్ స్కోర్‌తో పాటు టోఫెల్ తదితర పరీక్షల్లో అవసరమైన స్కోర్ సాధించి ఉండాలి. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనే లక్ష్యం ఉన్న బీసీ, ఈబీసీ విద్యార్థులకు మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యానిధి మంచి అవకాశాన్ని అందిస్తోంది.

---------------

# తెలంగాణలో అంగన్‌వాడీ ఉద్యోగాల జాతర..

**మొదటిపేజీ తరువాయి**

ఈ నియామకాలు జిల్లా స్థాయిలో జరగనున్నాయి. మొత్తం ఖాళీలలో జోన్-1 పరిధిలో 1,853 టీచర్ పోస్టులు, 7,737 ఆయా పోస్టులు ఉన్నాయి. జోన్-2 పరిధిలో 1,247 టీచర్ పోస్టులు, 5,145 ఆయా పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఇంటర్మీడియట్ (ఇంటర్) ఉత్తీర్ణులై ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఇంటర్వ్యూ ద్వారా జరగనుంది. ఎంపికలో భాగంగా అభ్యర్థుల ఇంటర్మీడియట్‌లో సాధించిన మార్కులకు 70 శాతం వెయిటేజీ ఇవ్వనున్నారు. ఇంటర్వ్యూకు 10 శాతం మార్కులు కేటాయించారు. అలాగే, ప్రత్యేక కేటగిరీల కింద వితంతువులకు 5 శాతం, అనాథలకు 10 శాతం, దివ్యాంగులకు 5 శాతం చొప్పున వెయిటేజీ కల్పించనున్నారు. ఈ నియామక ప్రక్రియను వేగవంతం చేసి, సెప్టెంబర్ నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది. ఈ నిర్ణయంతో వేలాది మంది నిరుద్యోగ మహిళలకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

# ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ డిజిటల్ ప్రాజెక్ట్

## విశాఖ కేంద్రంగా గూగుల్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్

**అమరావతి,ఆగస్టు 28( రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ డిజిటల్ ప్రాజెక్ట్ దక్కింది. ముంబై, చెన్నై తర్వాత దేశంలో మూడో అతిపెద్ద డిజిటల్ ల్యాండింగ్ హబ్‌గా ఏపీ అవతరించనుంది. సముద్రగర్భ ఇంటర్నెట్ కేబుల్స్ నిర్మాణంలో గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాలు భాగస్వామ్యం కానున్నాయి. విశాఖపట్నం కేంద్రంగా గూగుల్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌తో పాటు ఎఐ ఫెసిలిటీ అందుబాటులోకి రానుంది. మైక్రోసాఫ్ట్, లైట్‌స్టార్మ్, సింగ్‌టెల్ భాగస్వామ్యంతో సుమారు 3,600 కిలోమీటర్ల పొడవైన సముద్రగర్భ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ఈ కేబుల్ ద్వారా విశాఖపట్నానికి సింగపూర్, ఆగ్నేయాసియా ప్రాంతాలతో నేరుగా కనెక్టివిటీ ఏర్పడనుంది. 2029 ఆఖరు నాటికి మైక్రోసాఫ్ట్-లైట్‌స్టార్మ్ సముద్రగర్భ ఇంటర్నెట్ కేబుల్ నెట్‌వర్క్ అందుబాటులోకి రానుంది. మచిలీపట్నం-హైదరాబాద్-ముంబై, చెన్నై-హైదరాబాద్-ముంబై మార్గాల్లో కొత్త అంతర్గత డిజిటల్ ఫైబర్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయనున్నారు. దీంతో విశాఖపట్నం అంతర్జాతీయ డిజిటల్ గేట్‌వేగా మారే అవకాశం ఉంది. విశాఖపట్నం కేంద్రంగా గూగుల్ 'అమెరికా-ఇండియా కనెక్ట్' సబ్‌సీ కేబుల్‌ను ఏర్పాటు చేయనుంది. విశాఖ గూగుల్ సెంటర్‌లో పవర్-హంగ్రీ ఎఐ మోడల్స్ కంటే ఎఐ ఇన్ఫరెన్సింగ్, క్లౌడ్ సేవలకే మొగ్గు చూపనున్నట్లు తెలుస్తోంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా విశాఖ ఫెసిలిటీలో పునరుత్పాదక విద్యుత్, ఎయిర్ కూలింగ్ టెక్నాలజీలను గూగుల్ ఉపయోగించుకునే అవకాశం ఉంది. పశ్చిమాసియాలో కొనసాగుతున్న రాజకీయ అశాంతి నేపథ్యంలో సురక్షిత డిజిటల్ కారిడార్‌గా భారత తూర్పు తీరం రూపుదిద్దుకోనుంది.

# నియోజకవర్గాల విజన్ ప్లాన్..

**మొదటిపేజీ తరువాయి**

నియోజకవర్గాల వారీగా నిర్దిష్ట విజన్ ప్లాన్‌ను రూపొందించుకుని అమలు చేయడం దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌లో ప్రప్రథమంగా జరుగుతోందని, ఈ వినూత్న కార్యక్రమానికి జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు లభించిందని ముఖ్యమంత్రి తెలిపారు. కీ-పెర్ఫామెన్స్ ఇండికేటర్లకు అనుగుణంగా ప్రతి రంగంలో వృద్ధి సాధించేలా పనిచేయాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. క్షేత్రస్థాయిలో నిర్వహించే సమీక్షలు మొక్కుబడిగా కాకుండా, ప్రజలకు పూర్తిగా జవాబుదారీగా ఉండేలా చూడాలని ఆదేశించారు. అన్ని స్థాయిల్లోనూ పొలిటికల్ గవర్నెన్స్ సమర్థవంతంగా అమలైనప్పుడే సుపరిపాలన సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ నిర్ణయాలు, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములను చేసినప్పుడు అద్భుత ఫలితాలు వస్తాయని, ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి లభించిన ప్రజా స్పందనే ఇందుకు నిదర్శనమని గుర్తుచేశారు.

ఈ విజన్ ప్లాన్ అమలులో యంగ్ ప్రొఫెషనల్స్, నాలెడ్జ్ పార్ట్‌నర్లు, స్వర్ణ కార్యాలయాల సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని సీఎం పేర్కొన్నారు. సంప్రదాయ ధోరణి వీడి వినూత్నంగా ఆలోచించాలని, స్థానిక వనరులను సద్వినియోగం చేసుకుంటూ ఆయా నియోజకవర్గాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఇందుకోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'డేటా లేక్' లోని సమాచారాన్ని విశ్లేషించుకోవాలని, టెక్నాలజీని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ఆదేశించారు. ఉద్యోగుల సామర్థ్యం పెంచేందుకు ఇప్పటికే 1.50 కోట్ల ఆన్‌లైన్ కోర్సులు పూర్తి చేశారని తెలిపారు.

ప్రభుత్వ లక్ష్యం కేవలం నగదు బదిలీ కాదని, లబ్ధిదారులను ఆర్థికంగా నిలబెట్టి వారిలో సాధికారత తీసుకురావడమేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ౹ా4 ప్రాజెక్టు ద్వారా పేదలకు అవసరమైన చేయూత అందిస్తున్నామని, ప్రతి నియోజకవర్గంలో తలసరి ఆదాయం పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటామనే భరోసా కల్పించాలన్నారు. జిల్లాలకు, నియోజకవర్గాలకు వస్తున్న పరిశ్రమలు క్షేత్రస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించేలా (గ్రౌండింగ్) ప్రజాప్రతినిధులు, అధికారులు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆదేశించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు విద్య, వైద్యం భారంగా మారకుండా ఉండేందుకే 'తల్లికి వందనం', 'సంజీవని' వంటి పథకాలు తెచ్చామని సీఎం వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచడం వల్ల అదనంగా లక్ష మంది విద్యార్థులు చేరారని, ఇది వారి కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గించిందని పేర్కొన్నారు. మెగా డీఎస్సీ ప్రక్రియకు అడ్డంకులు సృష్టించే ప్రయత్నాలు జరిగినా, పారదర్శకంగా పూర్తి చేసి నిరుద్యోగ యువతకు న్యాయం చేశామని, దీనిపై విమర్శలు వస్తే టీచర్లే స్వయంగా ఉద్యమించిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రజలను మెప్పించగలిగితే వారి నుంచి సహకారం కూడా అదే స్థాయిలో ఉంటుందని సీఎం ఉద్ఘాటించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్థిక, ప్రణాళిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్, ఏపీఎస్‌డీపీఎస్ ఈడీ వీఆర్ అలపర్తి సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు జనసేన సన్నద్ధం

**మొదటిపేజీ తరువాయి**

ఆయా జిల్లాల వారీగా బలాబలాలు, పోటీ చేసే స్థానాలపై ఈ సమావేశంలో అగ్రనేతలు చర్చించారు. ఈ సమావేశంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నేతలు, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్నికలపై  మంత్రి కందుల దుర్గేశ్ కీలక వ్యాఖ్యలు చేశారు. 2021లో జరిగిన స్థానిక ఎన్నికల్లో ముందుకొచ్చిన జనసైనికులు, వీరమహిళలు ఆత్మగౌరవాన్ని కాపాడుతూ ఈ ఎన్నికల్లో కూటమి పార్టీల పొత్తుధర్మం పాటిస్తామని వ్యాఖ్యానించారు. స్థానిక ఎన్నికలపై కీలక అంశాలపై చర్చించామని మంత్రి తెలిపారు. యూత్‌ను లీడర్ షిప్ దిశగా తీసుకెళ్లేలా నిర్ణయించామని అన్నారు. ఈ ఎన్నికలపై 25 పార్లమెంట్‌లకు ప్రాతినిధ్యం అప్పగిస్తారని వెల్లడించారు. సెప్టెంబరు నెల అంతా పార్టీ బలోపేతం, నాయకత్వం బలంగా ఉండేలా చూసుకుంటామని చెప్పుకొచ్చారు. స్థానికంగా ఉండే పరిస్థితుల ఆధారంగా పోటీ చేయడంపై దృష్టిపెడతామని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు. స్థానిక ఎన్నికల్లో స్థానిక ఎన్నికల్లో జనసేన ఎక్కడ పోటీ చేయాలనే విషయాలపై ఆత్మీయ సమావేశంలో చర్చించామని మచిలీపట్నం ఎంపీ బాలశౌరి తెలిపారు. 2019 కంటే జనసేన ప్రాబల్యం పెరుగుతోందని అన్నారు. రానున్న ఎన్నికల్లో సీట్ల శాతం పెరిగితే బాగుంటుందని అనుకుంటున్నామన్నారు. తాము పోటీ చేసే స్థానాల్లో గెలవాలని నిర్ణయించామని తెలిపారు. క్రిమినల్ బ్యాక్ గ్రౌండ్ లేని వారిని స్థానిక ఎన్నికల్లో గెలిపించాలని నిర్ణయించామని ఎంపీ బాలశౌరి పేర్కొన్నారు. జనసేన స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత ఆత్మీయ సమావేశంలో అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. 2021 స్థానిక సంస్థల ఎన్నికల్లో తెగువతో పోటీ చేసిన 1000 మంది జనసేన అభ్యర్థులను సత్కరించారు. ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు అభ్యర్థులకు ఘనంగా సన్మానించారు.1000 మంది అభ్యర్థులను మంత్రి నాదెండ్ల మనోహర్ సత్కరించారు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసిన వారికి జనసేన పార్టీ గౌరవం ఇచ్చింది. అభ్యర్థుల సత్కారంతో ఈ ఎన్నికల సన్నద్ధత సమావేశం ప్రారంభమైంది. ఈ ఎన్నికల్లో పార్టీ కోసం నిలబడిన వారికి జనసేన అధినాయకత్వం ప్రత్యేక గౌరవం ఇచ్చింది.

----------

# 2047 నాటికి 50 శాతం పచ్చదనమే లక్ష్యం

**మంగళగిరి, ఆగస్టు 28( రిపబ్లిక్ న్యూస్)**

ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ గా నాగబాబు బాధ్యతలు స్వీకరణ అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అటవీ, వృక్ష సంపదను విస్తరించి 2047 నాటికి మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే లక్ష్యంగా బాధ్యతలు నిర్వర్తిస్తానని తెలిపారు. పర్యావరణ పరిరక్షణను కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రజలందరూ భాగస్వామ్యమయ్యే మహోద్యమంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. "ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించడం ఎంతో గౌరవంగా, బాధ్యతగా భావిస్తున్నాను. తనపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతలను అప్పగించిన ముఖ్యమంత్రి  నారా చంద్రబాబు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు. ఏపీ గ్రీన్ సొసైటీ నిర్దేశించుకున్న లక్ష్యాలను సమర్థవంతంగా సాధించేందుకు పూర్తి చిత్తశుద్ధితో కృషి చేస్తాను. రాష్ట్రంలో పచ్చదనం పెంపు, అటవీ విస్తీర్ణం అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాల సాధనకు ఏపీ గ్రీన్ ద్వారా కృషి చేస్తాను. పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే లక్ష్యం ప్రస్తుతం రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం 22.96 శాతంగా ఉంది. రాబోయే 2047 నాటికి రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో అటవీ, వృక్ష సంపదను కలిపి పచ్చదనాన్ని 50 శాతానికి



పెంచడమే మా ప్రధాన లక్ష్యం. ఇది కేవలం గణాంకాల కోసం పెట్టుకున్న లక్ష్యం కాదు. భావి తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన పర్యావరణం, మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. వాతావరణ మార్పులు ప్రపంచానికి సవాలుగా మారుతున్న ఈ సమయంలో పర్యావరణ పరిరక్షణ అనేది మనందరి బాధ్యత. అందుకే ఏపీ-గ్రీన్ కార్యక్రమాన్ని కేవలం అడవులకే పరిమితం చేయకుండా, రాష్ట్రంలోని ప్రతి అనుకూలమైన ప్రాంతంలో పచ్చదనాన్ని పెంచేలా కార్యాచరణ చేపడుతున్నాము. వ్యవసాయ భూములు, గ్రామాలు, పట్టణ ప్రాంతాలు, ప్రధాన రహదారుల ఇరువైపులా, కాలువ గట్లు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల ప్రాంగణాలు, పరిశ్రమల పరిసరాలు, అనుకూలమైన బంజరు భూములు ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తాం. పెద్ద ఎత్తున మొక్కల పెంపకం, తోటల అభివృద్ధిని ప్రోత్సహిస్తాం.

ఈ బృహత్తర లక్ష్యం విజయం కావాలంటే ఒక్క శాఖతో సాధ్యమయ్యేది కాదు. వ్యవసాయం, ఉద్యానవనం, పంచాయతీరాజ్, విద్య, పరిశ్రమలు, రెవెన్యూ, జలవనరులు, రవాణా, అటవీ శాఖలతోపాటు అన్ని సంబంధిత ప్రభుత్వ విభాగాలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతాం. ఏపీ గ్రీన్ కార్యక్రమాన్ని కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా మాత్రమే ఉండకూడదు. రైతులు, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సామాజిక బాధ్యత సంస్థలు, విద్యార్థులు, యువత, పారిశ్రామికవేత్తలు, ప్రతి పౌరుడిని ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలనుకుంటున్నాం. ఏపీ-గ్రీన్‌ను ఒక ప్రభుత్వ పథకంగా కాకుండా, ప్రజలందరూ భాగస్వామ్యమయ్యే గొప్ప ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. మొక్కలు నాటడం మాత్రమే మా లక్ష్యం కాదు. నాటిన మొక్కలను బతికించడం, వాటిని సంరక్షించడం, అవి ఆరోగ్యంగా ఎదిగేలా చూడటమే అసలైన బాధ్యత. నాటిన ప్రతి మొక్క మనుగడపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. వాటి సంరక్షణ, నిర్వహణ కోసం ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేస్తాం" అన్నారు.

# డీఎస్సీపై చర్చకు సిద్ధమన్నా జవాబేదీ

<u>**మంత్రి లోకేశ్ మరోమారు విమర్శలు**</u>

**ఒంగోలు,ఆగస్టు 28( రిపబ్లిక్ న్యూస్)**

"జగన్.. నీకు పదోసారి సవాల్ విసురుతున్నా. డేట్, టైమ్, ప్లేస్ ఫిక్స్ చెయ్. పులివెందులకు రమ్మన్నా వస్తా, తాడేపల్లిలోని నీ కొంపకు రమ్మన్నా వస్తా. చర్చకు నేను సిద్ధం, నువ్వు సిద్ధమా? ఏపీపీఎస్సీకి, డీఎస్సీకి తేడా తెలియని నువ్వు నాకు నీతులు చెబుతావా?" అంటూ విద్యాశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమన్వయ సమావేశంలో ఆయన శుక్రవారం పాల్గొని ప్రసంగించారు. జగన్ లాంటి చేతకాని నాయకుడిని తాను ఎన్నడూ చూడలేదని, ఆయనకు నిజం చెబితే తల వెయ్యి ముక్కలయ్యే శాపం ఉందని ఎద్దేవా చేశారు.

**డీఎస్సీ, వెలిగొండపై ఘాటు విమర్శలు**

గత ప్రభుత్వంలో డీఎస్సీపై 150 కేసులు వేయించినా, తాము విజయవంతంగా పూర్తిచేసి ఉద్యోగాలు ఇచ్చామని లోకేశ్ గుర్తుచేశారు. "అది మా చిత్తశుద్ధి. మీరు నిర్వహించిన గ్రూప్-1 అవకతవకలపై కోర్టు పర్యవేక్షణలో విచారణ జరుగుతోంది. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని న్యాయస్థానమే చెప్పింది. ఈ ఏడాది మాత్రమే కాదు, రాబోయే మూడేళ్లు కూడా డీఎస్సీ నిర్వహిస్తాం. జగన్ వాళ్ల తాత వచ్చినా మమ్మల్ని అడ్డుకోలేరు" అని స్పష్టం చేశారు.

వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసింది చంద్రబాబేనని, త్వరలో పూర్తి చేసి ప్రారంభించేది కూడా చంద్రబాబేనని అన్నారు. పనులు పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేశారని, ఇప్పుడు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి పనులు పూర్తి చేస్తుంటే క్రెడిట్ చోరీ అంటున్నారని మండిపడ్డారు.

**స్థానిక ఎన్నికల్లోనూ గెలుపే లక్ష్యం**

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని లోకేశ్ పిలుపునిచ్చారు. "అందరం కలిసికట్టుగా పనిచేస్తే సార్వత్రిక ఎన్నికల కంటే 2 శాతం అదనపు ఓట్లతో ఘన విజయం సాధిస్తాం. కార్యకర్తలు నా చుట్టూ కాదు, ప్రజల చుట్టూ తిరగండి. పదవులు ఇచ్చే బాధ్యత నాది" అని భరోసా ఇచ్చారు. మై టీడీపీ యాప్ ద్వారా 4 లక్షల మంది నాయకులను పర్యవేక్షిస్తున్నామని, పార్టీ కార్యక్రమాలను సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. ఒంగోలు పోతురాజు కాల్వ, నల్లకాలువల అభివృద్ధికి వచ్చే బడ్జెట్‌లో నిధులు కేటాయించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. అహంకారంతో వ్యవహరిస్తే ప్రజలకు దూరం అవుతామని హితవు పలికారు.

**మరో మూడుసార్లు గెలవాలి**

రాష్ట్రాన్ని పూర్తిగా గాడిలో పెట్టాలంటే కనీసం మరో మూడుసార్లు వరుసగా టీడీపీ కూటమి గెలవాల్సిన అవసరం ఉందని లోకేశ్ అభిప్రాయపడ్డారు. "గత ఎన్నికల్లో జనసేన, బీజేపీలతో కలిసి 94 శాతం సీట్లు గెలిచాం. మన ఐక్యత ఇలాగే కొనసాగాలి. సోషల్ మీడియాలో ఒకరిపై ఒకరు పోస్టులు పెట్టుకుంటే రాష్ట్రమే నష్టపోతుంది" అని అన్నారు.

తనపై గత ప్రభుత్వం 23 తప్పుడు కేసులు పెట్టిందని, వాటిలో అటెంప్ట్ మర్డర్, ఎస్సీ, ఎస్టీ కేసులు కూడా ఉన్నాయని గుర్తుచేశారు. తాను జగన్‌లా కంచుకోటలో పోటీ చేయలేదని, 40 ఏళ్లలో గెలవని మంగళగిరిలో 91 వేల మెజారిటీతో గెలవడం తన సత్తా అని అన్నారు.

**జగన్ తప్పులకు వైసీపీ నేతల బలి**

జగన్ చేసిన తప్పుడు పనుల వల్లే కొందరు వైసీపీ నాయకులు ఈరోజు జైళ్లకు వెళుతున్నారని, ఇప్పుడు వారంతా కులం కార్డు వాడుతున్నారని లోకేశ్ ఆరోపించారు. బీసీలకు 10 శాతం రిజర్వేషన్లు తగ్గించి 17 వేల మందికి పదవులు రాకుండా అడ్డుకున్నారని విమర్శించారు. అమర్‌నాథ్ గౌడ్, నందం సుబ్బయ్య, తోట చంద్రయ్య హత్యలను ప్రస్తావిస్తూ వైసీపీ పాలనలో అరాచకాలు పెరిగాయన్నారు. మాజీ మంత్రులు సీదిరి అప్పలరాజు, కారుమూరి నాగేశ్వరరావుల ఉదంతాలను ఉటంకిస్తూ.. వారు చేసిన తప్పుల వల్లే చట్టపరమైన చిక్కుల్లో పడ్డారని, దీనికి ప్రభుత్వానికి సంబంధం లేదని స్పష్టం చేశారు.

# కరువు కోరల్లో రాయలసీమ

**సీమకు చుక్క నీరు మిగలడం లేదు**

**శ్రీశైలం నీటిని ఆదా చేయాలి**

**విద్యుదుత్పత్తిని నియంత్రించాలి**

**పోతిరెడ్డిపాడు ద్వారా నీరు విడుదల చేయాలి**

**రైతులు రోడ్డెక్కే పరిస్థితి**

**పోరాటాలకు వెనుకాడం**

**: అనంత వెంకటరామిరెడ్డి**



**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 28 (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయని, రాయలసీమలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారిందని వైసీపీ మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. రాయలసీమకు కరువు కొత్తకాదని, అయితే సాగు, తాగునీటి అవసరాలను ముందుగానే గుర్తించి ప్రభుత్వం చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. అనంతపురం నగరంలోని హెచ్ఎల్సీ సమీపంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

**భూగర్భ జలాల పరిస్థితి ఆందోళనకరంగా ఉంది**

రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా సాగు విస్తీర్ణం 38 నుంచి 40 శాతానికి పడిపోయిన పరిస్థితి ఉందని, కొన్ని ప్రాంతాల్లో 48 శాతం, చిత్తూరు జిల్లాలో సుమారు 30 శాతం మేర మాత్రమే సాగు జరిగిందని తెలిపారు. సాధారణ వర్షపాతంతో పోలిస్తే 40 నుంచి 50 శాతం వరకు లోటు నమోదైన పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. వర్షాభావం కారణంగా భూగర్భ జలాలు భారీగా అడుగంటిపోయాయని, కొన్ని ప్రాంతాల్లో 20 మీటర్ల వరకు నీటిమట్టాలు పడిపోయాయని, అన్నమయ్య జిల్లాలో సుమారు 16 మీటర్ల మేర తగ్గాయని చెప్పారు. తిరుపతి తదితర ప్రాంతాల్లోనూ భూగర్భ జలాల పరిస్థితి ఆందోళనకరంగా ఉందన్నారు. శ్రీశైలం జలాశయంలోనూ నీటి లభ్యత తగ్గుతోందని, రాయలసీమ సాగు, తాగునీటి అవసరాలు శ్రీశైలం జలాలపై ఆధారపడి ఉన్నాయని తెలిపారు. కరువు ప్రభావంతో పశుగ్రాసం కూడా దొరకడం లేదని, రాష్ట్రవ్యాప్తంగా పాల ఉత్పత్తి సుమారు 70 శాతం వరకు తగ్గిపోయిందని అన్నారు.

**హంద్రీనీవా ద్వారా నీరు అందించే పరిస్థితి ఉండదు**

పశువులకు తాగునీరు, పశుగ్రాసం అందించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. శ్రీశైలం ప్రాజెక్టు నీటిని రాయలసీమ అవసరాలకు ప్రాధాన్యమిస్తూ వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీశైలం నీటిమట్టం 855 నుంచి 875 అడుగుల మధ్య ఉన్నప్పుడు నీటి వినియోగంపై ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించాలని, తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సుమారు 55 టీఎంసీల నీటిని ఎత్తిపోసుకుందని, 26 వేల క్యూసెక్కుల వరకు నీటిని ఎత్తిపోస్తున్న పరిస్థితి ఉందని పేర్కొన్నారు. విద్యుదుత్పత్తి కోసం నీటిని దిగువకు విడుదల చేయడాన్ని నియంత్రించాలని డిమాండ్ చేశారు. నాగార్జునసాగర్ ద్వారా కృష్ణా డెల్టాకు నీరు అందించే పరిస్థితి ఉన్నప్పటికీ రాయలసీమకు అవసరమైన నీటిని ముందుగా వినియోగించుకోవాలని అన్నారు. శ్రీశైలంలో నీటి నిల్వలు తగ్గిపోయిన తర్వాత విద్యుదుత్పత్తి పేరుతో నీటిని విడుదల చేస్తే అనంతపురం జిల్లాకు హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ద్వారా నీరు అందించే పరిస్థితి ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు.

**కరువు పరిస్థితుల్లో సాగు తాగునీటికి ప్రాధాన్యం ఇవ్వాలి**

నీటిమట్టం 880 అడుగులకు చేరిన తర్వాత హంద్రీనీవా ద్వారా నీటిని తీసుకెళ్లే ప్రయోజనం ఉండదని పేర్కొన్నారు. రాయలసీమలో ఆరుతడి పంటలకు నీరు అందించడంలో గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టిందని, సుమారు 70 వేల ఎకరాలకు నీరు అందించే అవకాశం ఏర్పడిందని తెలిపారు. మరో 22 టీఎంసీల వరకు నీరు వచ్చే అవకాశాలను కూడా వినియోగించుకోవాలని కోరారు. రాయలసీమ ప్రయోజనాలను పక్కనపెట్టి తెలంగాణకు నీటిని తరలించే పరిస్థితి ఉండకూడదని అన్నారు. ప్రస్తుత కరువు పరిస్థితుల్లో విద్యుదుత్పత్తిని నిలిపివేసి సాగు, తాగునీటికి ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత వైఎస్సార్ ప్రభుత్వ హయాంలో రైతులకు పంటల బీమా కింద రూ.8,600 కోట్లు, ఇన్‌పుట్ సబ్సిడీ కింద రూ.11 వేల కోట్ల వరకు అందించామని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు.

**ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించేవి మానుకోవాలి**

మాజీ మంత్రి శైలజానాథ్ మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతం పట్ల ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రజల సమస్యలపై ప్రభుత్వానికి బాధ్యత లేకుండా పోయిందని విమర్శించారు. రాయలసీమ ప్రాజెక్టులు నిండేలా నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించే విధానాలను మానుకోవాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని కోరారు. నీటి వనరులు లేకపోవడం, గిట్టుబాటు ధరలు లేకపోవడం వల్ల రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. ఆరుతడి పంటలకు కూడా నీరు అందించే పరిస్థితి లేకపోయిందని తెలిపారు. రాయలసీమ రైతాంగం ఇక మౌనంగా ఉండదని, ఉరవకొండలో రాస్తారోకో వంటి



ఆందోళనలు జరుగుతున్నాయని, నంద్యాల జిల్లాలోనూ రైతులు రోడ్లపైకి వచ్చే పరిస్థితి ఉందని పేర్కొన్నారు.

**వెలుగొండ ప్రాజెక్టు గుర్తింపుకు వైఎస్ రాజశేఖరరెడ్డి కృషి**

" నీళ్లు కొనుక్కోవచ్చు.. కరెంటు కొనలేం " అని వ్యాఖ్యానిస్తూ విద్యుదుత్పత్తి కోసం శ్రీశైలం నీటిని విడుదల చేయకుండా సాగు, తాగునీటికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. 854 అడుగుల తర్వాత కూడా పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని వినియోగించుకునే అవకాశాలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని అన్నారు. " గొంతు తడుపుకోవడం కోసం నీళ్లు అడుగుతున్నాం "అని పేర్కొంటూ రాయలసీమ ప్రాజెక్టులకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేస్తే రాయలసీమకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. పంటలు ఎండిపోతున్నాయని, వేరుశనగ పంట తీవ్రంగా దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమ ప్రాంతాన్ని కాపాడాలని, పోతిరెడ్డిపాడు ద్వారా ప్రాజెక్టులకు నీటిని విడుదల చేయాలని కోరారు. రైతులపై దౌర్జన్యం చేయడం కాకుండా వారి సమస్యలను పరిష్కరించాలని, రైతుల పక్షాన ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటామని స్పష్టం చేశారు. ప్రాజెక్టులకు నీళ్లు ఇవ్వాలని రైతులు కోరుతుంటే కేవలం ఫొటోలు దిగడం వల్ల ప్రయోజనం ఉండదని వ్యాఖ్యానించారు. శ్రీశైలం, తెలుగు గంగ ప్రాజెక్టులకు రైతుల అవసరాల కోసం నీటిని విడుదల చేసి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వెలుగొండ ప్రాజెక్టుకు గుర్తింపు రావడంలో వైఎస్ రాజశేఖరరెడ్డి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాల కృషి ఉందని పేర్కొన్నారు. రాయలసీమలో నెలకొన్న కరువు పరిస్థితులపై ప్రభుత్వం తక్షణమే స్పందించి సాగు, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, ప్రాజెక్టులకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని అనంత వెంకటరామిరెడ్డి, శైలజానాథ్ డిమాండ్ చేశారు.

## చిప్పగిరి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోండి

**ఏపీ రైతు సంఘం డిమాండ్**



**చిప్పగిరి, ఆగస్టు, 28, (రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి మండలంలోని రైతన్న లను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పి. హనుమంతు ఆలూరు మండల కార్యదర్శి ఈరన్న డిమాండ్ చేశారు. శుక్రవారం చిప్పగిరి మండలం నగర డోన గ్రామంలో రైతులతో కలిసి కంది, పత్తి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా హనుమంతు, ఈరన్న మాట్లాడుతూ జిల్లాలోనే చిప్పగిరి మండలం నిత్యం కరువు కాటకాలకు గురి అవుతూ అత్యంత వెనుకబడిన ప్రాంతంగా ఉందని అన్నారు. ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడిచిన సరైన వర్షాలు లేక ఖరీఫ్ లో మండలంలో విస్తారంగా వేసిన కంది, పత్తి, మిరప పంటలు సరైన వర్షపాతం లేక ఎండిపోతున్నాయని కనీసం పెట్టుబడి కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదని అన్నారు. తొలకరి వర్షాలతో రైతులు మంచి పంట వస్తుందని కంది పంటను విస్తారంగా వేస్తే ఒకవైపున కరువు, మరో వైపున జింకలు పంట పొలాలను సర్వనాశనం చేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం కరువు రైతాంగాన్ని ఆదుకోకపోతే ఆత్మహత్యలే శరణ్యమని అన్నారు. ఖరీఫ్ లో వేసిన ప్రతి రైతుకు ఎకరాకు 25 వేల చొప్పున పంట నష్టపరిహారం ఇచ్చి, పశువులకు పశుగ్రాసం అందజేయాలని, బ్యాంకుల్లో తీసుకున్న రుణాలు మాఫీ చేయాలని, కొత్త రుణాలు ఇవ్వాలని ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవడానికి పప్పు శనగ సన్ఫ్లవర్ విత్తనాలను ప్రభుత్వం ఉచితంగా అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నగరడోన గోపాల్, సుధాకర్, ఇంద్ర, రవి, మల్లేష్ రైతులు పాల్గొన్నారు.

## ఐటీఎస్ 87వ స్నాతకోత్సవం

**56 మంది విద్యార్థులకు పట్టాలు.. బి.టీఎచ్, ఎం.టీఎచ్ సర్టిఫికెట్ల ప్రదానం**



**గుత్తి ఆగస్టు 28 (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని అనంతపురం రోడ్డులో గల శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో ఇండియా థియోలాజికల్ సెమినరీ (ఐటీఎస్) 87వ స్నాతకోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రెవరెండ్ డాక్టర్ గాబ్రియేల్ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బైబిల్ విద్యను అభ్యసించి శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు కాన్వకేషన్ కార్యక్రమం నిర్వహించి పట్టాలు, సర్టిఫికెట్లు అందజేశారు.

ఇండియా థియోలాజికల్ సెమినరీ బైబిల్ కాలేజీలో బి.టీఎచ్, ఎం.టీఎచ్ కోర్సుల్లో రెండేళ్ల శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు ఈ సందర్భంగా పట్టాలు ప్రదానం చేశారు. రెజిస్ట్రార్ రెవరెండ్ డాక్టర్ గాబ్రియేల్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 56 మంది విద్యార్థులు పట్టభద్రులుగా ప్రకటించారు. విద్యాభ్యాసంతో పాటు దైవ సేవకు అంకితమై సమాజానికి సేవ చేయాలని ఈ సందర్భంగా పలువురు దైవ సేవకులు సూచించారు. కార్యక్రమానికి ఐటీఎస్ వ్యవస్థాపకులు రెవరెండ్ డాక్టర్ జోషి లీలన్, రెవరెండ్ డాక్టర్ వందన కుమార్, జీవన్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు పట్టభద్రులైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. బైబిల్ విద్య ద్వారా పొందిన జ్ఞానాన్ని సమాజ శ్రేయస్సుకు వినియోగించాలని, ప్రజల్లో ఆధ్యాత్మిక విలువలను పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. రెండేళ్ల శిక్షణను విజయవంతంగా పూర్తి చేసి పట్టాలు అందుకున్న విద్యార్థుల్లో నూతన ఉత్సాహం కనిపించింది. కుటుంబ సభ్యులు, దైవ సేవకులు, అధ్యాపకులు, నిర్వాహకులు పట్టభద్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్ మాత్యూవ్, ఫాస్టర్ వాసు అనిల్ కాంత్, ప్రవీణ్, అనిల్ బాబు, కె.ఎన్. జైపాల్ తదితర ఫాస్టర్లు, దైవ సేవకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పట్టభద్రులకు కాన్వకేషన్ సర్టిఫికెట్లను అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులు, అతిథులు, దైవ సేవకులు కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మాతృభాషను ప్రేమించాలి

**తెలుగు వెలుగు సేవా సంస్థ అధ్యక్షుడు టీవీ రెడ్డి**

**ఇతర భాషలను గౌరవించాలి**

**తెలుగు భాషకు గిడుగు విశేష కృషి**

**ఘనంగా తెలుగు భాషా దినోత్సవం**



**అనంతపురం సాహిత్యం, ఆగస్టు 28,(రిపబ్లిక్ న్యూస్):** మాతృభాషను ప్రతి ఒక్కరూ ప్రేమించాలని, అదే సమయంలో ఇతర భాషలను గౌరవించాలని తెలుగు వెలుగు సాహిత్య, సామాజిక సేవా సంస్థ అధ్యక్షుడు టీవీ రెడ్డి అన్నారు. తెలుగు భాషను సరళమైన వాడుక భాషగా ప్రజలకు చేరువ చేసేందుకు గిడుగు రామ్మూర్తి పంతులు చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. గిడుగు రామ్మూర్తి పంతులు సేవలను స్మరించుకుంటూ అనంతపురంలోని సెయింట్ ఆన్స్ హైస్కూల్ ఆవరణలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ థెరిసా అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి టీవీ రెడ్డితో పాటు పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ అరుణ, సిస్టర్ అమృత, సిస్టర్ పుష్పలీల, సిస్టర్ సుజాత, సిస్టర్ వినీల ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయిని మురారి రఘుగాయత్రి వక్తలను పరిచయం చేస్తూ గిడుగు రామ్మూర్తి పంతులు తెలుగు భాషాభివృద్ధికి చేసిన సేవలను వివరించారు.

**ఆత్మీయంగా ఆకట్టుకున్న సాహిత్య సంబరాలు**

ముఖ్య అతిథులు మాట్లాడుతూ మాతృభాష పట్ల విద్యార్థుల్లో అభిమానం పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగు భాషను ప్రజలకు సులభంగా అర్థమయ్యే వాడుక భాషలోకి తీసుకురావడానికి గిడుగు రామ్మూర్తి పంతులు చేసిన కృషి విశేషమన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గిడుగు రామ్మూర్తి పంతులుగా అబ్దుల్ అనాస్, తెలుగు తల్లిగా అక్షిత, సరస్వతిగా వాణి వేషధారణలతో ప్రదర్శనలు ఇచ్చి అలరించారు. నాలుగో తరగతి విద్యార్థులు తెలుగు భాష గొప్పతనాన్ని చాటే ప్రదర్శనలు నిర్వహించగా, పదో తరగతి విద్యార్థులు "తెలుగంటే పెరుగన్నం.. తెలుగు అంటే గుత్తొంకాయ" వంటి నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించిన విద్యార్థులను అతిథులు, ఉపాధ్యాయులు అభినందించారు.

**అధిక ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సత్కారం**

ఇదిలా ఉండగా 202526 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో తెలుగులో అత్యధిక మార్కులు సాధించిన 27 మంది విద్యార్థులను తెలుగు వెలుగు సాహిత్య, సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సత్కరించారు. సంస్థ



అధ్యక్షుడు టీవీ రెడ్డి విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. తెలుగు భాషను ప్రోత్సహిస్తూ విద్యార్థుల్లో భాషాభిమానాన్ని పెంపొందిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని, తెలుగు ఉపాధ్యాయినిని ఈ సందర్భంగా జ్ఞాపికలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణలో సందడి నెలకొంది.

## విద్యుత్ అమరవీరులకు నివాళి



**గుత్తి ఆగస్టు 28( రిపబ్లిక్ న్యూస్)** పట్టణంలోని సీపీఎం కాలనీలో విద్యుత్ అమరవీరుల 27వ సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకురాలు రేణుకమ్మ మాట్లాడుతూ.. 2000 సంవత్సరంలో విద్యుత్ బిల్లుల పెంపునకు వ్యతిరేకంగా బషీర్‌బాగ్‌లో నిర్వహించిన ఉద్యమంలో అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం ఆమె మాట్లాడుతూ.. అమరవీరుల పోరాటం ఫలితంగా సుమారు 15 సంవత్సరాల పాటు ప్రభుత్వాలు విద్యుత్ బిల్లులు పెంచలేదన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల మోటార్లకు మీటర్లు, స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ ఛార్జీలు పెంచుతున్నాయని విమర్శించారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా భవిష్యత్తులో ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నారాయణస్వామి, గంగాధర్, చందు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**జనతా వారధిలో వినతులు స్వీకరణ**



**అనంతపురం ఆగస్టు 28 (రిపబ్లిక్ న్యూస్):** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనతా వారధి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను బీజేపీ నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించిన నాయకులు సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే జనతా వారధి కార్యక్రమం ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను నిరంతరం తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇన్‌చార్జి తెగదొడ్డి తిమ్మారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా లీగల్ సెల్ కన్వీనర్ శ్రీధర్, పేరం గోకుల్‌రెడ్డి, ధార్మిక సెల్ కన్వీనర్ కాటమయ్య, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్ర, ఉపాధ్యక్షులు రాజేంద్ర, కరణం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ జనసేన నాయకురాలు మైలేరు సురేఖకు ఘన సన్మానం సన్మానం చేసిన పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**ఆళ్లగడ్డ ఆగస్టు 28 రిపబ్లిక్ న్యూస్** మంగళగిరిలో సీకే కన్వెన్షన్ నందు జరుగుతున్న జనసేన పార్టీ ఆత్మీయ సమావేశంలో 2021 రుద్రవరం మండలం్గ్రాజ జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన, గత వైసిపి ప్రభుత్వంలో నామినేషన్ వేయటానికి కూడ భయపడే రోజుల్లో వైసీపీ నాయకులు పోలీసులతో కేసులు పెడతామని బెదిరించిన, ప్రలోభాలు పెట్టిన, కిడ్నాప్ చేసిన నామినేషన్ విత్ డ్రా చేయాలని కుటుంబాన్ని భయపెట్టిన అన్నిటిని తట్టుకొని ఎదురొడ్డి పోటీ చేసి గ్లాస్ గుర్తు మీద 5,586 ఓట్లు సాధించిన వీరనారి, వీరమహిళ మైలేరి సురేఖకు శాలువా కప్పి, పుష్ప గుచ్ఛం ఇచ్చి




సన్మానించిన ఆహార మరియు పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్.



ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



## తిరుపతి విమానాశ్రయంలో ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడి కి ఘన స్వాగతం పలికిన తుడా చైర్మన్... డాలర్స్ దివాకర్ రెడ్డి





**రేణిగుంట ఆగష్టు :28(రిపబ్లిక్ న్యూస్ )**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం తిరుపతి విమానాశ్రయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్,తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్, తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి విమానాశ్రయంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డాలర్స్ దివాకర్ రెడ్డి స్పీకర్ అయ్యన్న పాత్రుడుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా ఘనంగా సత్కరించి,ఆత్మీయంగా స్వాగతం పలికారు . అనంతరం ఇరువురు పరస్పరం అభివాదం చేసుకుని,అభివృద్ధి, ప్రజా సంక్షేమం తదితర అంశాలపై ఆత్మీయంగా ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు యాదవ కార్పొరేషన్ అధ్యక్షుడు నరసింహ యాదవ్, శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు, తెదేపా తిరుపతి నియోజకవర్గ ఇంచార్జి జేబీ శ్రీనివాస్, మక్కి యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# నేటి బాలికే.. రేపటి తల్లి

### లింగ వివక్ష, బాల్యవివాహాలపై అవగాహన



**గుత్తి ఆగస్టు 28 (రిపబ్లిక్ న్యూస్):**
నేటి బాలికల ఆరోగ్య పరిరక్షణ ద్వారా రేపటి తరం తల్లులను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దవచ్చని వైద్యాధికారి డాక్టర్ కే. ప్రవీణ్‌కుమార్ అన్నారు. రాజాపురం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో శుక్రవారం లింగ వివక్ష, బాల్యవివాహాల నిరోధక చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. లింగ వివక్ష కారణంగా స్త్రీ, పురుష నిష్పత్తిలో వ్యత్యాసం పెరుగుతోందన్నారు. సమాజంలో ఆడబిడ్డ ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని సూచించారు. ఆడపిల్లలను వద్దనుకుంటే భవిష్యత్తులో తల్లి, భార్య, సోదరి వంటి బంధాలు కూడా దొరకడం కష్టమవుతుందని అన్నారు.గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చేయడం, ఆడశిశువు అని తెలిసి అబార్షన్ చేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణకు సంబంధించిన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా లింగ వివక్షను అరికట్టవచ్చన్నారు.
బాలికల భవిష్యత్తుకు విద్య ఎంతో దోహదపడుతుందని తెలిపారు. పిల్లలు మధ్యలోనే బడి మానేయడం వల్ల బాల్యవివాహాలకు అవకాశం ఏర్పడుతుందని, తల్లిదండ్రులు బాలికల చదువును కొనసాగించేలా ప్రోత్సహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెచ్ఈఓ సి. వెంకటేష్, పాఠశాల ప్రిన్సిపల్ అరుణకుమారి, ఏఎన్ఎం రోజా, ఆశా కార్యకర్తలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## రేణిగుంట కుర్రకాల్వ గ్రామంలో "మన ఊరు - మన జెండా" బహిరంగ సభ..



**రేణిగుంట ఆగష్టు :28(రిపబ్లిక్ న్యూస్ )**
ఆంధ్రప్రదేశ్‌లో భారతీయ జనతా పార్టీ బలోపేతమే లక్ష్యంగా చేపట్టిన "మన ఊరు – మన జెండా" ప్రచారంలో భాగంగా 28.08.2026 (శుక్రవారం) మధ్యాహ్నం 2:00 గంటలకు తిరుపతి జిల్లా, రేణిగుంట మండలం కుర్రకాల్వ గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం మరియు బహిరంగ సభ నిర్వహించారు. రేణిగుంట బీజేపీ నాయకుడు కుర్రకాల్వ వేణు ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సభకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ మరియు టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వికసిత్ భారత్ లక్ష్యాలను ప్రతి ఇంటా ప్రచారం చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని, గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. స్థానిక ప్రజా సమస్యల పరిష్కారానికి, గ్రామీణాభివృద్ధికి బీజేపీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని కోలా ఆనంద్ పేర్కొనగా, సభను విజయవంతం చేసినందుకు కుర్రకాల్వ వేణు ముదిరాజ్ గ్రామీణులకు మరియు పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీడీ బాలాజీ, కుర్రకాల్వ వేణు ముదిరాజ్, రాజా రాయల్, నరేష్ రాయల్, ప్రేమ్ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, భాస్కర్, ఇతర స్థానిక నేతలు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాదిగలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలి

### అర్హులను గుర్తించి స్థలాలు కేటాయించాలని వినతి



**గుత్తి ఆగస్టు 28 (రిపబ్లిక్ న్యూస్ ):** మున్సిపాలిటీ పరిధిలోని 569 సర్వే నంబర్‌లో మాదిగలకు ఇంటి స్థలాలు కేటాయించి పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ తహసీల్దార్ పుణ్యవతికి వినతిపత్రం అందజేశారు. ఏపీఎంఆర్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా లబ్ధిదారుల ఆధార్, రేషన్ కార్డులను అధికారులకు అందజేశారు. వాటిని త్వరగా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరినీ గుర్తించి ఇంటి స్థలాలు కేటాయించాలని, అనంతరం పట్టాలు మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు అడవి రాముడు, శివశంకర్, ఆటో అంజి, హరి, కోటేశ్వరరావు, గుత్తికోట గైడ్ రమేష్, గద్దల మోహన్‌బాబు, ఎల్లమ్మ, రంగస్వామి, వినయ్, కుళ్లాయి, ఓబులేసు, సలీం తదితరులు పాల్గొన్నారు.

# చోరీ కేసులో మహిళ అరెస్ట్



**ఆళ్లగడ్డ ఆగష్టు 28 రిపబ్లిక్ న్యూస్ :**ఆళ్లగడ్డ పట్టణంలోని పాతూరు వీధిలో అట్ల వేణుగోపాల్ రెడ్డి ఇంటిలో ఈనెల 27 న జరిగిన చోరీ కేసులో పెనుగొండ పుల్లమ్మ అనే మహిళను శుక్రవారం అరెస్టు చేసినట్లు పట్టణ సీఐ నాగరాజరావు తెలిపారు. శుక్రవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ చోరీ జరిగిన ఇంటిలో గత రెండు సంవత్సరాలుగా ఎవరు నివాసం లేని విషయాన్ని అదునుగా తీసుకొని సదరు మహిళ చోరీకి పాల్పడిందన్నారు. వాషింగ్ మిషన్ ఇంటిలోని వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకొని నిందితురాల్ని రిమాండ్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. నాగరాజారావు, ఎస్ ఐ పీరయ్య ఎ ఎస్ ఐ శ్రీనివాస గౌడ్,హెడ్ కానిస్టేబుల్ మహమ్మద్ రఫీ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# చెత్తకు చెక్.. కర్నూలుకు కొత్త రూపు!

### గార్గేయపురం డంప్‌యార్డులో బయో మైనింగ్ వేగవంతం

### రూ.330 కోట్లతో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్.. రోజుకు 200 టన్నుల వ్యర్థాల శాస్త్రీయ ప్రాసెసింగ్

### నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలి: కమిషనర్ చల్లా ఓబులేసు





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 28)**
నగరంలో పేరుకుపోయిన చెత్తకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కర్నూలు నగరపాలక సంస్థ చర్యలు ముమ్మరం చేసింది. నగర శివార్లలోని గార్గేయపురం డంప్‌యార్డులో కొనసాగుతున్న బయో మైనింగ్, వేస్ట్ టు ఎనర్జీ, ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను, సంబంధిత గుత్తేదారులను ఆదేశించారు.
గార్గేయపురం డంప్‌యార్డును సందర్శించిన కమిషనర్ పనుల పురోగతిని పరిశీలించి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే బయో మైనింగ్ ద్వారా ప్రాసెసింగ్ చేసిన వ్యర్థాలు తుది దశకు చేరుకున్నందున వాటిని త్వరితగతిన తరలించాలని సూచించారు. ఖాళీ అవుతున్న స్థలాన్ని భవిష్యత్ వ్యర్థాల నిర్వహణ అవసరాలకు వినియోగించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**10 లక్షల టన్నుల చెత్తకు రిమీడియేషన్**

గార్గేయపురం, జోహరాపురం డంప్‌యార్డుల్లో సుమారు 60 ఎకరాల విస్తీర్ణంలో దశాబ్దాలుగా పేరుకుపోయిన సుమారు 10 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను బయో మైనింగ్ ద్వారా రిమీడియేషన్ చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. నగరాన్ని పరిశుభ్రంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ ప్రక్రియను చేపట్టినట్లు పేర్కొన్నారు.బయో మైనింగ్ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడంతో పాటు ప్రాసెసింగ్ చేసిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించాలని సంబంధిత గుత్తేదారులను ఆదేశించారు.

**రూ.330 కోట్లతో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్**

చెత్త డంపింగ్‌కు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో గార్గేయపురం డంప్‌యార్డులో 15 ఎకరాల విస్తీర్ణంలో పీపీపీ విధానంలో రూ.330 కోట్ల వ్యయంతో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు చేసిందని కమిషనర్ వెల్లడించారు. ప్లాంట్ నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

**రోజుకు 200 టన్నుల వ్యర్థాల ప్రాసెసింగ్**

ఆధునిక వ్యర్థాల నిర్వహణలో భాగంగా 9.5 ఎకరాల విస్తీర్ణంలో రూ.8 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్లాంట్ అందుబాటులోకి వస్తే రోజుకు 200 మెట్రిక్ టన్నుల ఘన వ్యర్థాలను శాస్త్రీయంగా ప్రాసెసింగ్ చేసి పునర్వినియోగానికి అనువుగా మార్చే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

**వినాయక ఘాట్ పనులపై ప్రత్యేక దృష్టి**

అంతకుముందు వినాయక ఘాట్ వద్ద సీసీ రహదారి, ప్యాచ్ వర్క్ పనులను కమిషనర్ పరిశీలించారు. వినాయక నిమజ్జనం నాటికి ఘాట్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని సూచించారు.అనంతరం జోహరాపురం రోడ్డులో ఈ-ఆటోల పార్కింగ్, చార్జింగ్ కేంద్రాలు, గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ పాయింట్ల నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగం పెంచాలని అధికారులకు సూచించారు.
కార్యక్రమంలో డీఈఈలు పవన్ కుమార్ రెడ్డి, నరేష్, వెహికల్ ఇన్‌చార్జి కురుబ మధుబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు హుస్సేన్, శివశంకర్, యువరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాత్రివేళల్లో పోలీసుల పహారా.. నేరాలకు కళ్లెం

### జిల్లావ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ ముమ్మరం.. అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులపై ప్రత్యేక నిఘా







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 28)**
జిల్లాలో నేరాలను అరికట్టి ప్రజలకు పూర్తి భద్రత కల్పించడమే లక్ష్యంగా పోలీసులు విజిబుల్ పోలీసింగ్‌ను ముమ్మరం చేశారు. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రాత్రివేళల్లో పోలీసు బృందాలు విస్తృతంగా గస్తీ నిర్వహిస్తూ అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులపై నిఘా పెట్టారు.కర్నూలు, ఎమ్మిగనూరు, పత్తికొండ, ఆదోని సబ్‌డివిజన్ల పరిధిలో ప్రత్యేక పోలీసు బృందాలు రంగంలోకి దిగి తనిఖీలు చేపట్టాయి. అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తుల వివరాలను పరిశీలించడంతో పాటు అవసరమైన చోట వారి వేలిముద్రలను సేకరిస్తున్నారు. అనుమానాస్పద వాహనాలను తనిఖీ చేస్తూ నేరాలకు ఆస్కారం లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు.కర్నూలు నగరంలో తాలూకా సీఐ తేజమూర్తి ఆధ్వర్యంలో బ్లూకోల్ట్స్, క్యూఆర్‌టీ బృందాలు విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాయి. ప్రధాన రహదారులు, ముఖ్య కూడళ్లు, నేరాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో పోలీసులు నిరంతరం గస్తీ నిర్వహించారు.
మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని గుర్తించేందుకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు కూడా నిర్వహించారు. రహదారి ప్రమాదాల నివారణకు 'స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో' కార్యక్రమాన్ని చేపడుతున్నారు. వాహనదారులు బాధ్యతగా వ్యవహరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని పోలీసులు సూచించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా ఘటనలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు కోరారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 లేదా డయల్ 100కు సమాచారం అందించాలని సూచించారు. నేర నియంత్రణ, ప్రజల భద్రత కోసం చేపడుతున్న పోలీసు చర్యలకు ప్రజలు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్ ఏర్పాటు చేయాలి

### న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు

### బీజేపీ డిక్లరేషన్ ఏమైంది..? హైకోర్టు అంశంపై మీ వైఖరి ఏమిటో స్పష్టం చేయాలి: డీసీసీ అధ్యక్షుడు క్రాంతి నాయుడు







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 28)**
కర్నూలులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు శాశ్వత బెంచ్ ఏర్పాటు చేయాలని డీసీసీ అధ్యక్షుడు, న్యాయవాది క్రాంతి నాయుడు బోయ డిమాండ్ చేశారు. హైకోర్టు బెంచ్ కోసం న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది.
క్రాంతి నాయుడు బోయ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుల బృందం దీక్షా శిబిరాన్ని సందర్శించి న్యాయవాదులకు పూలమాలలు వేసి సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా క్రాంతి నాయుడు మాట్లాడుతూ.. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన సమయంలో హైకోర్టు ఏర్పాటు చేస్తామని చెప్పి, ఇప్పుడు బెంచ్ అంటున్నారని, తాజాగా సర్క్యూట్ బెంచ్ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు."బీజేపీ డిక్లరేషన్ ఏమైంది..? హైకోర్టు విషయంలో బీజేపీ, జనసేనల వైఖరి ఏమిటో అసెంబ్లీలో తీర్మానం చేసి స్పష్టం చేయాలి" అని ఆయన డిమాండ్ చేశారు.రాయలసీమ ప్రజలకు న్యాయం మరింత చేరువ కావాలంటే కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్ ఏర్పాటు చేయడం అవసరమని తెలిపారు. భౌగోళిక, ఆర్థిక అవరోధాల కారణంగా న్యాయస్థానాలను ఆశ్రయించడంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు.రాయలసీమ ప్రజలు హైకోర్టు వ్యవహారాల కోసం దూర ప్రాంతాలకు పదేపదే ప్రయాణించాల్సి వస్తోందని, దీనివల్ల ప్రయాణం, వసతి, న్యాయ ఖర్చులతో పాటు విలువైన సమయం కూడా వృథా అవుతోందని అన్నారు. ముఖ్యంగా పేదలు, రైతులు, కార్మికులు, మహిళలు, సామాన్య కక్షిదారులకు ఈ పరిస్థితి న్యాయం పొందడంలో ఆచరణాత్మక అవరోధంగా మారుతోందని తెలిపారు.సర్క్యూట్ బెంచ్ లేదా కాలానుగుణ సిట్టింగ్స్ పరిమిత పరిష్కారం మాత్రమేనని, రాయలసీమ వంటి విస్తారమైన ప్రాంతానికి నిరంతర న్యాయ ప్రాప్యత కల్పించాలంటే శాశ్వత హైకోర్టు బెంచ్ మాత్రమే సమర్థవంతమైన సంస్థాగత పరిష్కారం అని క్రాంతి నాయుడు పేర్కొన్నారు.కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్ ఏర్పాటు చేయాలన్న డిమాండ్ కొత్తది కాదని, ఎన్నో సంవత్సరాలుగా న్యాయవాదులు ప్రజాస్వామ్య, న్యాయపరమైన మార్గాల్లో పోరాటం చేస్తున్నారని గుర్తుచేశారు. ఈ డిమాండ్ ఏ ప్రాంతానికీ వ్యతిరేకం కాదని, అమరావతికి లేదా కోస్తా ఆంధ్రకు వ్యతిరేకంగా దీనిని చూడాల్సిన అవసరం లేదన్నారు.అభివృద్ధి, పరిపాలనా వికేంద్రీకరణతో పాటు న్యాయ ప్రాప్యత వికేంద్రీకరణకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు అవసరమైన న్యాయ, పరిపాలనా, మౌలిక వసతులను సిద్ధం చేసి, ప్రక్రియను స్పష్టమైన కాలపరిమితిలో పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని, సంబంధిత రాజ్యాంగబద్ధ సంస్థలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు బి. బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎన్.సి. బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, జిల్లా ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ ఈ. లాజరస్, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి వశీ భాష, ఐఎన్‌టీయూసీ సిటీ అధ్యక్షుడు రేపల్లె ప్రతాప్, కాంగ్రెస్ నాయకులు రెడ్డిపోగు విజయభాస్కర్ తదితరులు పాల్గొని న్యాయవాదుల దీక్షలకు సంఘీభావం తెలిపారు.

# గిడుగు రామమూర్తి పంతులు జయంతి సందర్బంగా తెలుగు బాషా దినోత్సవ వేడుకలు

**ఆళ్లగడ్డ ఆగస్టు 28 రిపబ్లిక్ న్యూస్**

రేపు ఆగస్టు 29వ తేదీ తెలుగు వ్యవహారిక భాష ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని తెలుగు భాష దినోత్సవం యావత్ తెలుగుజాతి జరుపుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకుని అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల లోని కే పి జి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో విద్యార్థులు తెలుగు అక్షర ఆకృతిలో కూర్చుని తెలుగు భాష దినోత్సవాన్ని చాటిచెప్పుతూ తెలుగు భాష గొప్పతనాన్ని తెలుపుతూ గిడుగు వెంకట రామమూర్తి పంతులును స్మరించుకొంటూ వందనం వందనం తెలుగు తల్లికి వందనం, దేశభాషలందు తెలుగు లెస్స, మాతృభాష తల్లిపాల వంటిది పరాయి భాష డబ్బా పాల వంటిది, గిడుగు వెంకట రామమూర్తి పంతులుకి జై, భారత్ మాతాకీ జై, జై తెలుగుతల్లి అంటూ నినాదాలతో తెలుగు భాష గొప్పతనాన్ని శుభాకాంక్షల తెలుపుతూ తెలుగుజాతి



గౌరవాన్ని స్ఫూర్తిగా తెలిపారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా సందేశానిస్తూ సందేశానిస్తూ దేశభాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు తెలిపారని తెలుగు గ్రాంధిక భాష నుండి వ్యవహారిక భాషలోనికి సాహిత్యాన్ని విద్యార్థులకు చదువు అందించాలని తెలుగు వ్యవహారిక భాష ఉద్యమంతో తెలుగు వ్యవహారిక భాషను అమలులోకి తెచ్చినందుకు వారి జయంతిని తెలుగు భాష దినోత్సవం గా జరుపుకుంటూ తెలుగు భాష కోసం కృషి చేస్తున్నటువంటి సందర్భం ఇది అమ్మ భాష తెలుగు, తెలుగు భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత తెలుగువారమైన మన అందరి మీద ఉంది అమ్మ భాష తెలుగు భాషను మర్చిపోతే అమ్మను మరిచిపోయినట్లే మాతృభాష తల్లిపాల వంటిది పరాయి భాష డబ్బా పాల వంటిది నేటి పోటీ ప్రపంచంలో ఆంగ్ల భాష అవసరమే కానీ మాతృభాష తెలుగు భాషను మరచిపోవద్దు కవులు చెప్పినట్లు తెలుగు భాష తియ్యదనం తెలుగుజాతి గొప్పదనం తెలుసుకున్న వాళ్లకి తెలుగే ఒక మూలధనం అన్నారు తెలుగు భాష మన సంస్కృతికి ఆచార వ్యవహారాలకు ఐక్యతకు ప్రతీక తెలుగు భాష కోసం మన తెలుగు కవులు అందించిన సాహిత్యము మహోన్నతమైన వారి సాహిత్యము సమాజ హితం సంస్కార వంతమైనది విద్యార్థులు తప్పకుండా పద్యాలు నేర్చుకొని వాటి భావము తెలుసుకొని తెలుగు సాహిత్యాన్ని చాటి చెప్పి తెలుగు భాష గౌరవాన్ని నిలబెట్టవలసిన బాధ్యత నేటి విద్యార్థులపై ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మహమ్మద్ రఫీ తెలుగు పండితులు విజయలక్ష్మి సుబ్బలక్ష్మి ప్రమీల మరియు నాగేంద్ర మునావర్ సుబ్బయ్య మనోహర్ సిద్దు విచిత కుమారి అయిషా సుమిత్ర ఫరిదా పాల్గొన్నారు.

# వైస్సార్ విగ్రహానికి నల్లారంగు వేసిన సిద్ధం రమణారెడ్డికి 30 రోజులు రిమాండ్ విధించిన ఆళ్లగడ్డ మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్

**ఆళ్లగడ్డ ఆగస్టు 28 రిపబ్లిక్ న్యూస్**

ఆళ్లగడ్డ పట్టణం నాలుగు రోడ్ల సర్కిల్ లో వున్న డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నల్లారంగు పూసిన కేసులో ముద్దాయి ఐన సిద్ధం రమణ రెడ్డికిఆళ్లగడ్డ మండల ఎక్సక్యూటివ్ మేజిస్ట్రేట్ 30 రోజులు రిమాండ్ విధించారని పట్టణ సి ఐ నాగరాజారావు తెలిపారు ఆళ్లగడ్డ పట్టణ సీఐ నాగరాజారావు మాట్లాడుతూ గత నెలలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహాన్ని ధ్వంసం చేస్తానని ఫేస్బుక్ ప్రచారం మాధ్యమాలలో పోస్టు చేశారని ఆ సందర్భంగా ఇతనిపై బైండవురు కేసులు పెట్టడం జరిగింది అనంతరం ఆళ్లగడ్డ పట్టణంలోని నాలుగు రోడ్ల సెంటర్లో ఉన్న డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నల్ల రంగు వేయడం జరిగిందని అందువల్ల అతనిపై కేసు నమోదు అయిందని బైండోవర్ కేసు పైనే ఎగ్జిక్యూట్ చేయవలసిందిగా కోరగా సిద్ధం రెడ్డి రమణారెడ్డి డబ్బులు కట్ట లేనందువల్ల నెల రోజులు జైలు శిక్ష మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్.విధించారని తెలిపారు.




# ర్యాంకింగ్ బరిలో అనంత టెన్నిస్ తారలు

**జిల్లా స్థాయి టోర్నమెంట్ ప్రారంభం**

**టెన్నిస్ క్రీడకు కొత్త ఊపు**

**రాష్ట్రస్థాయిలో క్రీడాకారులకు అవకాశం**



**అనంతపురం స్పోర్ట్స్, ఆగస్టు 28,(రిపబ్లిక్ న్యూస్):**

జిల్లాలో టెన్నిస్ క్రీడకు మరింత ప్రోత్సాహం కల్పించడంతో పాటు యువ క్రీడాకారుల్లో పోటీతత్వాన్ని పెంపొందించే లక్ష్యంతో జిల్లా స్థాయి టెన్నిస్ ర్యాంకింగ్ టోర్నమెంట్ శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. అనంతపురం స్పోర్ట్స్ అకాడమీలోని నాదల్ ఎడ్యుకేషన్ అండ్ టెన్నిస్ స్కూల్ వేదికగా అనంతపురం జిల్లా లాన్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలు ప్రారంభమయ్యాయి.

**పోటీలకు ఎంపికయ్యేందుకు మార్గం సుగమం**

జిల్లా స్థాయిలో ర్యాంకింగ్ ఆధారిత పోటీలు నిర్వహించడం ద్వారా క్రీడాకారులకు తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశం లభించడంతో పాటు, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యేందుకు మార్గం సుగమం కానుంది. టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమానికి ఆర్డిటి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ, ఏడీఎల్ టిఏ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్(చిన్న బాబు), ఐపీఎల్ టి ఏ జాయింట్ సెక్రటరీ నాగరాజు బాబు (బాబ్జీ), ఏడిఎల్ టిఏ ప్రతినిధి బి.ఆర్.ప్రసన్న, ట్రెజరర్ రమేష్ ఎల్.ఎన్. హాజరయ్యారు.



అనంతపురం జిల్లా లాన్ టెన్నిస్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డ్రైవింగ్ స్కూల్ చిన్న బాబు

**ప్రతిభావంతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది**

ఈ సందర్భంగా సాయి కృష్ణ మాట్లాడుతూ జిల్లాలో టెన్నిస్ క్రీడాభివృద్ధికి ర్యాంకింగ్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడాకారులకు నిరంతరం పోటీ వాతావరణం కల్పించినప్పుడే వారి ప్రతిభ మరింత మెరుగుపడుతుందని తెలిపారు. చిన్న వయసు నుంచే క్రీడలపై ఆసక్తి పెంచడంతో పాటు ప్రతిభావంతులను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతపురం జిల్లాలో టెన్నిస్ క్రీడలను మరింత బలోపేతం చేసేందుకు ఆర్డిటి తరఫున భవిష్యత్తులో నిర్వహించే కార్యక్రమాలకు అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. క్రీడాకారులు, తల్లిదండ్రులు అందుబాటులోకి వస్తున్న ఇటువంటి పోటీ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**శిక్షణా కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తాం**

ఏ డి ఎల్ టి ఏ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ (చిన్న బాబు) మాట్లాడుతూ జిల్లా స్థాయి ర్యాంకింగ్ టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచే క్రీడాకారులకు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం లభిస్తుందని తెలిపారు. వచ్చే నెల కాకినాడలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ టోర్నమెంట్‌కు జిల్లా నుంచి ప్రతిభావంతులు ప్రాతినిధ్యం వహించేలా ఈ పోటీలు ఉపయోగపడతాయని చెప్పారు. అనంతపురంలో టెన్నిస్ క్రీడకు మరింత ప్రాచుర్యం కల్పించేందుకు భవిష్యత్తులో మరిన్ని ర్యాంకింగ్ టోర్నమెంట్లు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

**రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ పోటీలకు అనంతపురం వేదిక**

ఐపీఎల్ జాయింట్ సెక్రటరీ నాగరాజు బాబు మాట్లాడుతూ లెట్స్ లో టోర్నమెంట్ నిర్వహణకు వేదిక కల్పించిన ఆర్డిటి కి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ పోటీలకు అనంతపురం వేదిక కావడం వల్ల జిల్లాలో టెన్నిస్ క్రీడాకారులకు మరిన్ని అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. క్రీడాకారులు నిరంతర సాధనతో పాటు పోటీల్లో పాల్గొనడం ద్వారా తమ ఆటతీరును మెరుగు పరుచుకోవచ్చని తెలిపారు. అనంతపురంలో టెన్నిస్ క్రీడను మరింత విస్తరించే ఉద్దేశంతో త్వరలో అనంతపురం టెన్నిస్ లీగ్ ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అనంతరం ముఖ్య అతిథులు టెన్నిస్ కోర్టుల్లోకి వెళ్లి మ్యాచ్‌లను ప్రారంభించారు. పోటీల సందర్భంగా క్రీడాకారులు ఉత్సాహంగా తలపడగా, కోచ్‌లు, తల్లిదండ్రులు, క్రీడాభిమానులు వారిని ప్రోత్సహించారు.

**క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించేలా**

టోర్నమెంట్ నిర్వహణ బాధ్యతలను నెట్స్‌ఆర్డిటి కోఆర్డినేటర్, టోర్నమెంట్ డైరెక్టర్ విశాల్ విజయ్‌కుమార్, టెన్నిస్ కోచ్, టోర్నమెంట్ డైరెక్టర్ హరికిషోర్ పర్యవేక్షిస్తున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పాల్గొంటున్న యువ టెన్నిస్ క్రీడాకారులకు ఈ పోటీలు విలువైన పోటీ అనుభవాన్ని అందించనున్నాయి. ర్యాంకింగ్ పాయింట్లతో పాటు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశాన్ని అందించే ఈ టోర్నమెంట్ ద్వారా అనంతపురం జిల్లాలో టెన్నిస్ క్రీడకు మరింత ఊపు వస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. టెన్నిస్‌లో ఈ టోర్నమెంట్ నిరంతర పోటీలు, ర్యాంకింగ్ అవకాశాలతో క్రీడాకారుల్లో ఆత్మవిశ్వాసం పెంచి, రాష్ట్రస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు అనంతపురం క్రీడాకారులు రాణించేలా బాటలు వేస్తుందని నిర్వాహకులు తెలిపారు.








# జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చి, బిల్డింగ్ లు నిర్మించి ఇవ్వాలని ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా లకు వినతి పత్రం సమర్పించిన ప్రెస్ క్లబ్ నాయకులు.



**పాములపాడు ఆగస్టు 28 రిపబ్లిక్ న్యూస్:-** మండల కేంద్రమైన పాములపాడులోని, తహసిల్దార్ కార్యాలయం దగ్గర ప్రత్యేక గ్రీవెన్స్ కు హాజరైన నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, నంద్యాల జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా, ఆత్మకూరు ఆర్డీవో వెంకట శివ లకు జర్నలిస్టులకు ప్రభుత్వం అనువైన చోట ఇంటి స్థలాలు ఇచ్చి, బిల్డింగులు కట్టించి ఇవ్వాలని, గతంలో మాదిరిగా రైల్వే పాసులు కూడా మంజూరు చేయాలని కోరుతూ సోషల్ మీడియా ప్రతినిధులు ఎస్.షర్ఫుద్దీన్ అలి, జి.గోవిందు, భావన వినోద్ కుమార్, కే.అంకన్న, వెంకట శివుడు, దక్కా శ్రీకాంత్, షేక్.రఫీ, శివారెడ్డి, బి.స్వాములు, జి.ప్రవీణ్ కుమార్, కే.మోషే, ఆర్.మురళీమోహన్, ఎం.శ్రీనివాసరావు, నాగ స్వామి నాయక్, తదితరులు వినతి పత్రం సమర్పించారు. స్పందించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, ఆర్డిఓ లు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోండి, త్వరలో మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

# ప్రజా సమస్యలను కలెక్టర్ జి.రాజకుమారి, ఎమ్మెల్యే గిత్త.జయసూర్య ల దృష్టికి తీసుకువెళ్లిన బిజెపి నాయకులు ఆర్.మురళీమోహన్, జి.ప్రవీణ్

**పాములపాడు ఆగస్టు 28 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, పలు గ్రామాల ప్రజా సమస్యలను ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్)లో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా కి, ఎమ్మెల్యే గిత్త.జయసూర్య లకు బిజెపి మండల అధ్యక్షుడు రాయపాటి మురళీమోహన్. ప్రధాన కార్యదర్శి జీ.ప్రవీణ్ కుమార్, తదితర నాయకులతో కలిసి వినతి పత్రాలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్, మండల ప్రధాన కార్యదర్శి జీ.ప్రవీణ్ కుమార్ లు మాట్లాడుతూ జిల్లా బిజెపి అధ్యక్షుడు అభిరుచి మధు సూచనలతో మండలంలోని, పలు సమస్యలను కలెక్టర్ కు తెలియజేసినట్లు తెలిపారు. మండల కేంద్రంలో పాములపాడు లో బిసి స్మశాన వాటికకు కంచె ఏర్పాటు చేయాలని, అలాగే నీటి సదుపాయంతో పాటు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, పున: నిర్మాణంలో ఉన్న దాదాపుగా 12 సంవత్సరాలపైగా నిర్మాణం సాగని రామాయణం గుడిని త్వరగా పూర్తి చేయాలని, ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా బస్ షెల్టర్ ఏర్పాటు చేసి, ప్రయాణికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, శిధిలావస్థలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాన్ని నూతనంగా నిర్మించాలని కోరారు. అలాగే రుద్రవరం గ్రామంలో సిసి రోడ్లు, విద్యుత్ స్తంభాలకు తీగలు లాగాలని, అర్హులైన పేదవారికి నివాస గృహాలు, వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కలెక్టర్ జి.రాజకుమారి గణియా, ఎమ్మెల్యే గిత్త.జయసూర్య లకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పదాధికారులు గోపాలకృష్ణయ్య, రాము, సూర్యం, వెంకటేశ్వర్లు, రామాంజనేయులు, మల్లికార్జున, వెంకటరమణ, మంగలి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# బానకచర్ల క్రాస్ రెగ్యులేటర్‌ను సందర్శించిన నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియ



**నంద్యాల బ్యూరో, ఆగస్టు 28 (రిపబ్లిక్ న్యూస్).**

నందికొట్కూరు నియోజకవర్గ శాసనసభ్యులు గిత్త జయసూర్య గారు, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా గారు శుక్రవారం బానకచర్ల క్రాస్ రెగ్యులేటర్‌ను సందర్శించి నీటి ప్రవాహం, సాగునీటి సరఫరా పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా రెగ్యులేటర్ వద్ద నీటి ప్రవాహం, ప్రస్తుత సాగునీటి పరిస్థితులు, రైతులకు అందుతున్న నీటి సరఫరా తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. సాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రైతులకు సాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట అధికారుల మధ్య సమన్వయంతో సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలే ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. సాగునీటి వనరులను సమర్థవంతంగా వినియోగించడంతో పాటు రైతులకు అవసరమైన సమయంలో నీరు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# హుసేనాపురం గ్రామంలోఎల్ నినో ప్రభావిత ప్రాంతాల్లో ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల క్షేత్రస్థాయి పర్యటన





**ఓర్వకల్లు ప్రతినిధి, ఆగస్టు 28 (రిపబ్లిక్ న్యూస్)**

కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలంహుస్సేనాపురం, గ్రామంలో తీవ్రమైన ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో కర్నూలు జిల్లా హుస్సేనాపురం గ్రామంలో ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు శుక్రవారం క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించి పంటల పరిస్థితిని పరిశీలించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు చేపట్టాల్సిన పంటల ప్రణాళిక, పంటల రక్షణ చర్యలపై శాస్త్రవేత్తలు రైతులకు సూచనలు అందించారు.ఈ పర్యటనలో డా. డి. సంపత్ కుమార్, డీన్, స్టూడెంట్స్ ప్రోగ్రామ్స్, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, డా. వి. జయలక్ష్మి, సహాయ పరిశోధన సంచాలకులు, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, నంద్యాల, శాస్త్రవేత్తలు డా. అశోక్ కుమార్, డా. ఎస్. బాలాజీ నాయక్, డా. రాఘవేంద్ర చౌదరి, డా. నరసింహులు తదితరులు పాల్గొన్నారు. గ్రామ రైతులు వెంకటేశ్వర్లు, నజీర్ తదితరులు పాల్గొని పంటల పరిస్థితిని శాస్త్రవేత్తలకు వివరించారు.

వర్షాల ఆధారంగా ప్రత్యామ్నాయ పంటల ఎంపికశాస్త్రవేత్తలు మాట్లాడుతూ, సెప్టెంబర్ నెలలో సరిపడ వర్షపాతం నమోదైతే జొన్న, శనగ పంటలను విత్తుకోవాలని సూచించారు. వర్షపాతం తక్కువగా ఉండే పరిస్థితుల్లో మినుము, కొర్ర, ఉలవలు వంటి తక్కువ కాల వ్యవధి మరియు తక్కువ నీటి అవసరం ఉన్న పంటలను ప్రత్యామ్నాయంగా ఎంపిక చేసుకోవాలని తెలిపారు.

**ప్రస్తుత పంటల్లో బెట్ట పరిస్థితులను ఎదుర్కోవాలి**

ఈ సంవత్సరం తీవ్రమైన ఎల్ నినో ప్రభావం వలన ప్రస్తుతం ఖరీఫ్‌లో సాగులో ఉన్న పత్తి, కంది, ఆముదం పంటలు చాలా వరకు దెబ్బతిన్నాయి అని తెలిపారు, కొంతవరకు ఈ పంటల్లో బెట్ట పరిస్థితులను తట్టుకునేందుకు పంట అవసరాన్ని బట్టి 13-0-45 లేదా 19:19:19 నీటిలో కరిగే ఎరువులను ఎకరానికి 1.01.5 కిలోల చొప్పున పిచికారీ చేయాలని శాస్త్రవేత్తలు సూచించారు. అయితే పంట పరిస్థితి, నేల తేమ, వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనల మేరకు మాత్రమే పోషక ద్రావణాలను వినియోగించాలని తెలిపారు.

రైతులు అవసరానికి మించి ఎరువులు, పురుగుమందులు మరియు ఇతర వ్యవసాయ రసాయనాలను పిచికారీ చేసి అనవసరంగా పెట్టుబడి ఖర్చులను పెంచుకోవద్దని శాస్త్రవేత్తలు సూచించారు. పంట పరిస్థితిని నిరంతరం గమనిస్తూ, అందుబాటులో ఉన్న శాస్త్రీయ సలహాలను పాటించడం ద్వారా వర్షాభావ పరిస్థితుల్లో పంట నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు.

## వేణుగోపాల స్వామికి అభిషేక పీఠం బహుకరణ



**చౌడేపల్లి ప్రతినిధి ఆగస్టు 28 రిపబ్లిక్ న్యూస్**
స్థానిక రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయానికి దాత అభిషేక పీఠాన్ని బహుకరించారు శుక్రవారం స్థానిక ఆలయంలో ప్రధాన అర్చకుడు వశిష్టాచార్యులు నిర్వహణ గ్రామ పెద్దలు పిల్లారి జీవన్ ప్రకాష్, రాజన్న లకు చౌడేపల్లి కి చెందిన శబరి నాథ్ గుప్తా స్వామివారి తిరుమంజమునకు అవసరమయ్యే అభిషేక పీఠాన్ని అందించారు.వారిని సత్కరించి స్వామివారి దర్శన భాగ్యం కల్పించారు.

## బోయకొండ గంగమ్మను దర్శించుకున్న మాజీ చైర్మన్ ఎస్.కె.ఆర్



**చౌడేపల్లి ప్రతినిధి ఆగస్టు 28 రిపబ్లిక్ న్యూస్**
బోయకొండ మాజీ చైర్మన్ ఎస్కె వెంకటరమణారెడ్డి శుక్రవారం బోయకొండ గంగమ్మ ను దర్శించుకున్నారు రాహుకాల సమయంలో లోకమాత గంగమ్మను ఆయన దర్శించుకున్నారు అనంతరం మండపంలో వేద ఆశీర్వాదం తీసుకున్నారు. బోయకొండ గంగమ్మ ఆలయం మరింత అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని అమ్మవారి సేవకు కృత నిశ్చయంతో ఉన్నారని ఆయన ఈ సందర్భంగా అన్నారు.

## జంధ్యాల పౌర్ణమి ఘనముగా చౌడేపల్లిలో నిర్వహించారు



**చౌడేపల్లి ప్రతినిధి ఆగస్టు 28 రిపబ్లిక్ న్యూస్**
అన్నమయ్య జిల్లా మండల కేంద్రమైన చౌడేపల్లి గ్రామంలో బజారు వీధులు వెలసియున్న కన్యకా పరమేశ్వరి దేవస్థానము నందు జంధ్యాల పౌర్ణమి ఘనముగా నిర్వహించారు. కన్యకా పరమేశ్వరి దేవస్థాన అర్చకులు సరస సురేష్ బాబు అధ్యక్షతన నూతన యజ్ఞోప ధారణ మరియు పాత యజ్ఞోప విసర్జన జరిగినది. పై కార్యక్రమమునకు నూతన జంధ్యాలు మరియు ప్రసాదము దిండుకుర్తి సుధాకర్ బాబు కుటుంబ సభ్యులు వితరణ చేశారు. సుధాకర్ బాబు జంధ్యాల పౌర్ణమి గురించి తెలియజేశారు, జంధ్యాల పౌర్ణమి అనేది హిందువులకు అత్యంత పవిత్రమైన పండుగ దీనిని రాఖీ పౌర్ణమి మరియు శ్రావణాల పౌర్ణమి అని కూడా పిలుస్తారు . ఈ పండుగ ప్రతి సంవత్సరము శ్రావణమాసంలో వచ్చే శుక్ల పక్ష పౌర్ణమి రోజున జరుపుకుంటారు. ఈరోజు వైశ్యులు, బ్రాహ్మణులు, క్షత్రియులు ఈ పండుగ జరుపుకుంటారు ఈరోజు గాయత్రి మంత్రాన్ని జపించిన చాలా మంచిది. ఈ పండుగను దక్షిణ భారతదేశంలో ఉపాకర్మ అని కూడా పిలుస్తారు. ఈరోజును ఒక పవిత్ర దినముగా భావిస్తారు.

## చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద అదుపుతప్పిన ప్రజల పైకి దూసుకెళ్లిన కారు ,మహిళలకు తీవ్ర గాయాలు.





**రైల్వే కోడూరు ఆగస్టు 28 రిపబ్లిక్ న్యూస్.**
ఓబులవారిపల్లె మండలం కడప చెన్నై జాతీయ రహదారి చెన్నకేశవస్వామి దేవాలయం వద్ద కారు అదుపుతప్పి ప్రజలపైకి దూసుకు పోవడంతో మహిళలకు తీవ్ర గాయాలు అయ్యాయి.
పెళ్లి వేడుక ముగించుకుని తిరిగి వస్తుండగా ఘటన. జరిగినది,
పెళ్లి సందడి ముగిసింది... ఆనందంగా స్వగ్రామానికి బయలుదేరిన పెళ్లి బృందాన్ని ఒక్కసారిగా రోడ్డు ప్రమాదం విషాదంలోకి నెట్టింది. మంగంపేటలోని చెన్నకేశవ స్వామి ఆలయం సమీపంలో కారు అదుపుతప్పి ప్రమాదానికి గురికావడంతో అందులో ప్రయాణిస్తున్న పలువురు మహిళలు తీవ్రంగా గాయపడ్డారు.కోడూరు పట్టణానికి చెందిన పెళ్లి బృందం చిన్న ఓరంపాడు గ్రామంలో జరిగిన వివాహ వేడుకకు హాజరై తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. ఆలయం సమీపంలో ఒక్కసారిగా కారు అదుపుతప్పడంతో ప్రమాదం సంభవించినట్లు తెలుస్తోంది.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి క్షతగాత్రులను బయటకు తీసి రైల్వే కోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి చేరుకున్న వెంటనే వైద్యులు, వైద్య సిబ్బంది అత్యవసర వైద్య సేవలు ప్రారంభించారు. తీవ్రంగా గాయపడిన మహిళలకు చికిత్స అందిస్తూ వారి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.ప్రమాద సమాచారం తెలుసుకున్న కోడూరు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సీహెచ్ రమేష్ బాబు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. క్షతగాత్రులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడంతో పాటు అవసరమైన సహాయ సహకారాలు అందించారు.పెళ్లి వేడుకకు వెళ్లి ఆనందంగా తిరిగి వస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకోవడంతో బాధిత కుటుంబాల్లో ఆందోళన నెలకొంది. ప్రమాదానికి అసలు కారణం ఏమిటన్నది పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

# ఓర్వకల్లు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

**తాగునీరు, రోడ్లు, బోర్లు, పైపులైన్ల సమస్యలపై గళం -ఓర్వకల్లు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో సమస్యల ప్రస్తావన.**

**అభివృద్ధికి తోడ్పడిన ఎంపీపీ, ఎంపీటీసీలకు లకు ఘన సన్మానం -ఓర్వకల్లు మండల ఎంపీడీవో నాగ అనసూయ**




**ఓర్వకల్లు ప్రతినిధి, ఆగస్టు 28 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఓర్వకల్లు మండల ఎంపీడీవో నాగ అనసూయ ఆధ్వర్యంలో... మండల పరిషత్ అధ్యక్షులు కోటకొండ తిప్పన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.
మండలంలోని పలు గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యలు, రహదారుల ఇబ్బందులు, వ్యవసాయ బోర్లు, పైపులైన్ల సమస్యలపై ఎంపీటీసీలు గళం వినిపించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను కోరారు. మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఎంపీడీవో నాగ అనసూయ అధికారులను ఆదేశించారు.డిజిటల్ విద్యుత్ బిల్లులపై అభ్యంతరాలు.
విద్యుత్ శాఖ అమలు చేస్తున్న డిజిటల్ పేమెంట్ విధానంపై కొందరు ఎంపీటీసీలు అభ్యంతరం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఆన్‌లైన్‌లో విద్యుత్ బిల్లులు చెల్లించడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులు పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. గతంలో మాదిరిగానే నేరుగా విద్యుత్ బిల్లులు చెల్లించే అవకాశం కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఓర్వకల్లు మండల విద్యుత్ శాఖ ఏఈ మాట్లాడుతూ. ఈ అంశంపై జిల్లా అధికారులతో మాట్లాడి, డిజిటల్ పేమెంట్ విధానంపై గ్రామీణ ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించే వరకు గతంలో ఉన్న విధానాన్ని కొనసాగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.
రైతులకు వ్యవసాయ సూచనలు,సమావేశంలో కర్నూలు వ్యవసాయ శాఖ అగ్రికల్చర్ ఆఫీసర్ (టెక్నికల్) హెచ్.వై. అనసూయ రైతులకు పాడి, పంటల సాగుకు సంబంధించి పలు సూచనలు చేశారు. రైతులు పంటల ఎంపికలో జాగ్రత్తలు పాటించాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.
పంటలకు అవసరమైన మేరకే ఎరువులను వినియోగించాలని, తెగుళ్ల నివారణకు వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలని తెలిపారు. సాగు ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు రైతుల్లో క్షేత్రస్థాయి అవగాహన పెంచేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య**

ఓర్వకల్లు మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ. మా పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నామని విద్యాశాఖ అధికారి ఓంకార్ యాదవ్ తెలిపారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో ప్రైవేట్ పాఠశాలలతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత శాతంతో పాటు మంచి మార్కులు సాధించారని పేర్కొన్నారు.
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా బోధనతో పాటు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా చర్యలు చేపడుతున్నామని ఓంకార్ యాదవ్ వెల్లడించారు.
ఎంపీపీ, ఎంపీటీసీలకు ఘన సన్మానంసమావేశం అనంతరం ఐదేళ్లపాటు మండల అభివృద్ధికి, ప్రజా సేవలకు కృషి చేసిన మండల పరిషత్ అధ్యక్షులు కోటకొండ తిప్పన్న, ఎంపీటీసీలను ఘనంగా సన్మానించారు. శాలువాలు కప్పి, పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు.
మండలంలోని 22 గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేశారని ఎంపీడీవో నాగ అనసూయ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధుల పాత్ర అభినందనీయమన్నారు.
ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షులు కోటకొండ తిప్పన్న మాట్లాడుతూ.. తమ సేవలను గుర్తించి అధికారుల సమక్షంలో ఘనంగా సత్కరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తమ సేవలను గుర్తించిన ఎంపీడీవో నాగ అనసూయకు ఎంపీటీసీల తరఫున ప్రత్యేక అభినందనలు తెలిపారు.
సమావేశంలో మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీలు, ఈఓడబ్ల్యూలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు అర్బన్ 32 వార్డులో ఇంటింటి ప్రచారం

**పాణ్యం నియోజకవర్గ టిడిపి యువ నాయకులు గౌరు జనార్ధన్ రెడ్డి**



**కల్లూరు ప్రతినిధి, ఆగస్టు 28 (రిపబ్లిక్ న్యూస్)**



కల్లూరు అర్బన్ 32 వ వార్డ్ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి ఆలయం నందు 2ఏళ్ల,నమ్మకం అభివృద్ధి నంక్షేమం' కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించిన పాణ్యంనియోజకవర్గం టిడిపి యువ నాయకులు గౌరు జనార్ధన్ రెడ్డి ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారుప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపాను. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టైలర్ నాగరాజు,ఖాజా బందే నవాజ్, రవి ప్రకాశ్ రెడ్డి, పియు మాదన్న, వలీ,మరియు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## షేక్ జలీల్ మాతృమూర్తి మృతిటీ వై జె ఎఫ్ నాయకుల పరామర్శ

**కుటుంబాన్ని ఓదార్చిన స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 ( రిపబ్లిక్ న్యూస్ )**
నారాయణఖేడ్ తెలంగాణ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీ వై జె ఎఫ్ ) సంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్ జలీల్ మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మరణించారు.ఈ విషాద వార్త తెలుసుకున్న జర్నలిస్ట్ కుటుంబం తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది.విషయం తెలుసుకున్న వెంటనే టీ వై జె ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ గారు గురువారం జిల్లా మండల యూనియన్ సభ్యులతో కలిసి జలీల్ గారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా షేక్ మహబూబ్, మాట్లాడుతూ అమ్మ లేని లోటు ఎవరూ తీర్చలేనిది.జలీల్ గారి కుటుంబానికి టీ వై జె ఎఫ్ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది.వారి మాతృమూర్తి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాం అని సంతాపం తెలిపారు.ఈ పరామర్శ కార్యక్రమంలో టీ వై జె ఎఫ్ జిల్లా నాయకులు, మండల ప్రతినిధులు, సీనియర్ జర్నలిస్టులు పాల్గొని జలీల్ గారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు టీ వైజె ఎఫ్ కుటుంబం తరఫున మాతృమూర్తికి ఘన నివాళి.

# మత్తు పదార్థాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

**విద్యార్థులు, యువత క్రమశిక్షణతో ఉంటేనే దేశ భవిష్యత్తు బాగుంటుంది: జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 28)**
జిల్లాలో మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి అధికారులను ఆదేశించారు.
కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన నార్కోటిక్స్ కోఆర్డినేషన్ కమిటీ (ఎన్‌కార్డ్) సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించి జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణకు చేపడుతున్న చర్యలను సమీక్షించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత క్రమశిక్షణతో ఉంటేనే దేశ భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. మాదక ద్రవ్యాల వ్యసనం వ్యక్తుల జీవితాలతో పాటు వారి కుటుంబాలు, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. జిల్లాలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు, నిషేధిత మత్తు పదార్థాల అక్రమ రవాణా, నిల్వలు, విక్రయాలపై నిరంతరం నిఘా కొనసాగించాలని పోలీసు, ఎక్సైజ్, విద్య, వైద్య ఆరోగ్య శాఖలతో పాటు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.
తల్లిదండ్రులు తమ పిల్లలపై నమ్మకంతో వారిని వసతి గృహాల్లో ఉంచుతున్నారని, విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జిల్లాలోని 30 పడకల మత్తు విముక్తి కేంద్రంలో అందుతున్న వైద్య సేవలపై సంబంధిత వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. చికిత్స అనంతరం కోలుకున్న వారి తల్లిదండ్రులతో మాట్లాడించి మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో



అవగాహన కల్పించేలా ప్రచారం నిర్వహించాలని సూచించారు.ఆర్టీసీ కొరియర్ సేవల ద్వారా మత్తు పదార్థాల రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. విద్యాసంస్థలు, వాటి పరిసరాల్లోని దుకాణాలు, పండ్ల విక్రయ కేంద్రాల వద్ద మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగం జరగకుండా విద్యాశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్న వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మాదక ద్రవ్యాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో కీలకమని కలెక్టర్ అన్నారు. అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే ప్రజలు వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు. మత్తు పదార్థాలు వినియోగించిన వారిని గుర్తించేందుకు అవసరమైన పరీక్షా పరికరాలను వినియోగించాలని సూచించారు.

**రహస్యంగా గంజాయి సాగుపై నిఘా**



సమావేశంలో కర్నూలు అదనపు ఎస్పీ హుశేన్ పీరా మాట్లాడుతూ కౌతాళం మండలంతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో రహస్యంగా గంజాయి సాగు చేస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. గంజాయిని పశువులకు వ్యాధులు రాకుండా, అవి బాగా పనిచేసేందుకు వినియోగిస్తున్నామని కొందరు రైతులు చెప్పినప్పటికీ, ఆ పంటను ధ్వంసం చేసినట్లు కలెక్టర్‌కు వివరించారు.
జిల్లాలోని వ్యవసాయ అధికారులు గంజాయి సాగుపై నిరంతరం నిఘా ఉంచి, అనుమానాస్పద సాగు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గంజాయి వినియోగిస్తున్న విద్యార్థులను గుర్తించినప్పుడు వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.
విద్యార్థులను చిన్న వయసు నుంచే సిగరెట్ వంటి వ్యసనాలకు దూరంగా ఉంచితే భవిష్యత్తులో మత్తు పదార్థాలకు అలవాటు పడే అవకాశాలు తగ్గుతాయని అదనపు ఎస్పీ పేర్కొన్నారు.

**ఈగల్ క్లబ్‌లతో విస్తృత అవగాహన**

పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో ఈగల్ క్లబ్‌లను ఏర్పాటు చేసి మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ 'పల్లెబాట' కార్యక్రమంలో భాగంగా ఈగల్ బృందాలు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాయని చెప్పారు.ప్రజలు తమ పరిసరాల్లో గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే ఈగల్ టోల్‌ఫ్రీ నంబర్ 1972కు తెలియజేయాలని అధికారులు కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

**ఆరుగురికి చికిత్స**

ఈగల్ బృందం ఎస్సై రమేష్ నాయక్ మాట్లాడుతూ జిల్లాలో మత్తు పదార్థాలు వినియోగించిన అనుమానితులకు పరీక్షలు నిర్వహించగా నలుగురు పాజిటివ్‌గా గుర్తించామని తెలిపారు. వారిని విశాఖపట్నంలోని పునరావాస కేంద్రానికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే గంజాయి వినియోగించిన ఇద్దరిని కర్నూలు మత్తు విముక్తి కేంద్రానికి పంపించి చికిత్స అందిస్తున్నామని కలెక్టర్‌కు వివరించారు.సమావేశంలో డీటీసీ శాంతకుమారి, డీఎంహెచ్‌వో కామేశ్వరరావు, డీఈవో సుధాకర్, ఆర్ఐవో లాలెప్ప, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రావు, డీసీ లేబర్ వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రాధిక, క్లస్టర్ యూనివర్సిటీ, కళాశాలల అధికారులు, లీగల్ టీం ఎస్సై రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888



# ఊపిరి ఉన్నంతవరకు అన్నాచెల్లెల అనుబంధమే ఈ రక్షాబంధన్

## -జగిత్యాల జిల్లా ఇంటర్నేషనల్ ఉమెన్స్ రైట్స్ అధ్యక్షుడు ఆడెపు రాజమౌళి

**రాయికల్ మండలం ఆగస్టు 28( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో ఇంటర్నేషనల్ వుమెన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఆడపు రాజమౌళి కి తన సోదరి రాఖీ కట్టి ఆనందం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ అన్న చెల్లెల కంటే ఆస్తులు ఐశ్వర్యాలు అంతస్తులు తాత్కాలికమే కానీ చిన్నప్పటి నుంచి కలిసిమెలిసి పెరిగిన తోడబుట్టలా వారి జ్ఞాపకాలు స్థిరమైందని ఆడపు రాజమౌళి అన్నారు ప్రేమాభిమానాలే జీవితాంతము నిలిచే నిజమైన సంపదని ఒకే తొటలో పూసిన వేరువేరు పువ్వుల కలయికనే మన అక్క చెల్లెల తమ్ముళ్ల అనుబంధం అని ఊపిరి ఉన్నంతవరకు విడిపోని నిశ్శబ్దమైన ప్రేమానుబంధమని రాజమౌళి అన్నారు ఎలాంటి పరిస్థితుల్లో ఒకరినొకరు



సోదరా సోదరులను దూరం చేసుకోకూడదు అని సోదరుడి అండతో రాముడు గెలిచాడని తన సోదరుడిని దూరం చేసుకుని రావణుడు ఓటమిపాలయ్యాడని రాజమౌళి ఈ సందర్భంగా ఆయన అన్నారు

అన్నదమ్ములు అక్క చెల్లెలు కాలం ఎటు తీసుకెళ్లిన ఒకరి ఎదుగుదలలో మరొకరు నిలబడటమే నిజమైన అనుబంధమని చిన్నపాటి చిలిపి అల్లర్లు ఆశ్చర్యపరిచే కానుకలు తోడబుట్టిన వారి నవ్వుల్లో జీవితానికి అసలైన సంతోషమని రాజమౌళి తెలిపారు గొడవలు ఎన్ని ఉన్నా అమాయకమైన ప్రేమే అన్నాచెల్లెల అనుబంధాన్ని అమూల్యంగా మార్చేదని ఇదే అన్నాచెల్లెల అనుబంధం అని సోదరుడు సమక్షంలో కొండంత ధైర్యం అని అమాయకమైన చిరునవ్వులే అన్నాచెల్లెల నిశ్శబ్ద ప్రేమకు నిదర్శమని అమ్మలాంటి మంచి స్నేహితురాలి లాంటి తోడు ఒకే రూపంలో లభిస్తే దానికంటే అదృష్టం జీవితము ఏదీ లేదని మన జీవితమే ధన్యం అని రాజమౌళి అన్నారు

# ప్రతి కార్యకర్త సమన్వయంతో ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలి.

## ముక్కా రూపానందరెడ్డి.

**రైల్వే కోడూరు ఆగస్టు 28రిపబ్లిక్ న్యూస్.**
రైల్వే కోడూరు రాఘవరాజపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లంగా పుల్లంపేట మండల పార్టీ నాయకులు, కార్యకర్తలతో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు, ప్రతికార్యకర్త ఎన్నికల సమయంలో చిత్తశుద్ధితో పార్టీ విజయానికి కృషిచేయాలనీ కార్యకర్తలకు భవిష్యత్తు కార్యచరణ పై దిశా నిర్దేశం చేసిన కోడూరు టీడీపీ పార్టీ ఇంచార్జ్ కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డిఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా టీడీపీ శ్రేణులు పనిచేయాలని పుల్లంపేట నేతలు, కార్యకర్తలకు ముక్కా రూపానంద రెడ్డిఅన్నారు,పార్టీలో సమస్యలుంటే చర్చించుకుని పరిష్కరించుకోవాలని పుల్లంపేట టీడీపీ శ్రేణులకు ముక్కా రూపానంద రెడ్డి పిలుపునిచ్చారు, రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంచడం వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు.మండలంలోని గ్రామాల్లో పార్టీ పరిస్థితి, ప్రజల సమస్యలు, పార్టీ







కార్యక్రమాల అమలు, ఎన్నికల సమయంలో అనుసరించాల్సిన కార్యాచరణపై నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకున్నారు. పార్టీకి సంబంధించిన ఏవైనా సమస్యలు లేదా అంతర్గత ఇబ్బందులు ఉంటే వాటిని పరస్పరం చర్చించుకుని పరిష్కరించుకోవాలని సూచించారు.ఎన్నికల సమయంలో ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేస్తూ పార్టీ విజయానికి కృషి చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు కోరారు. పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.పుల్లంపేట మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీకి బలమైన పునాది ఉండేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని సమావేశంలో నిర్ణయించారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# వి.ఎన్. రామసుబ్బారెడ్డి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం.

**రైల్వే కోడూరు ఆగస్టు 28 రిపబ్లిక్ న్యూస్.**
ఓబులవారిపల్లి మండలం కొర్లకుంట గ్రామపంచాయతీకి చెందిన వి.ఎన్. సరళమ్మ, వి.ఎన్. రామసుబ్బారెడ్డి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పరిధిలోని పాపిరెడ్డిపల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరంలోని జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.
ట్రస్టు అధినేత వి.ఎన్. విశ్వనాథరెడ్డి, ప్రధాన కార్యదర్శి వత్తలూరు చెన్నమరెడ్డి శివకుమార్‌రెడ్డి, మిత్రులు నాని రెడ్డి, శ్రీహరి, కాశిరెడ్డి తదితరులు ఆశ్రమాన్ని సందర్శించి అక్కడి వారికి ఆప్యాయతతో పలకరించారు.
ఈ సందర్భంగా ఆశ్రమంలోని వారికి దుప్పట్లు పంపిణీ చేసి, అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తమకు సాధ్యమైనంత మేరకు సేవ చేయాలనే సంకల్పంతో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమంలో అందరికీ భోజన సదుపాయం కల్పించారు ఆశ్రమానికి అండగా భారీ విరాళం



అన్నదానంతోనే తమ సేవా కార్యక్రమాన్ని ముగించకుండా ఆశ్రమ అభివృద్ధికి కూడా అండగా నిలిచారు. జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమ ప్రధాన గేటు నిర్మాణం కోసం భారీ విరాళాన్ని అందజేశారు.
భవిష్యత్తులో ఆశ్రమ ప్రధాన గేటు "వి.ఎన్. సరళమ్మ వి.ఎన్. రామసుబ్బారెడ్డి సేవా ట్రస్టు" పేరుతో ఉండేలా నిర్మాణం చేపట్టేందుకు ఈ విరాళాన్ని అందించారు.
ఒక పూట అన్నం పెట్టడం కేవలం భోజనం పెట్టడం కాదు.. ఆకలితో ఉన్న మనిషికి ఆత్మీయతను అందించడం. దుప్పటి ఇవ్వడం కేవలం వస్త్రం ఇవ్వడం కాదు.. చలిలో ఉన్నవారికి భరోసా కల్పించడం. ఆశ్రమ నిర్మాణానికి చేయూతనివ్వడం కేవలం విరాళం ఇవ్వడం కాదు.. ఆ ఆశ్రమ భవిష్యత్తుకు అండగా నిలవడం.
ఈ కార్యక్రమం ద్వారా వి.ఎన్. విశ్వనాథరెడ్డి, వత్తలూరు చెన్నమరెడ్డి శివకుమార్‌రెడ్డి, నాని రెడ్డి, శ్రీహరి, కాశిరెడ్డి తదితరులు సేవకు ఆస్తి కాదు.. సేవ చేయాలనే మనసు ముఖ్యమని చాటిచెప్పారు.
ఆకలి తీర్చిన చేతులు.. ఆప్యాయత పంచిన మనసులు.. ఆశ్రమ అభివృద్ధికి అండగా నిలిచిన దాతృత్వం.. వెరసి వి.ఎన్. సరళమ్మ వి.ఎన్. రామసుబ్బారెడ్డి సేవా ట్రస్టు సేవా కార్యక్రమం మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. ఈ సేవా కార్యక్రమాన్ని ఆశ్రమ నిర్వాహకులు, స్థానికులు అభినందించారు.

# సంచిలో అనాథ శిశువు

**కన్నబిడ్డను వదిలేసిన వైనం**
**అంగన్‌వాడీ కేంద్రం ప్రాంగణంలో కలకలం**
**ఏడుపు విని గుర్తించిన గ్రామస్థులు**

**తనకల్లు క్రైమ్, ఆగస్టు 28,(రిపబ్లిక్ న్యూస్):**
అంగన్‌వాడీ కేంద్రం వద్ద ఓ నవజాత శిశువును సంచిలో ఉంచి గుర్తుతెలియని వ్యక్తులు వదిలివెళ్లిన ఘటన శ్రీ సత్యసాయి జిల్లా తనకల్లు మండలం చీకటిమానిపల్లి గ్రామంలో శుక్రవారం కలకలం రేపింది. అంగన్‌వాడీ కేంద్రం సమీపంలో నుంచి వెళ్తున్న గ్రామస్థులకు సంచిలో నుంచి పసికందు ఏడుపు వినిపించడంతో అనుమానం వచ్చి చూడగా విషయం వెలుగులోకి వచ్చింది. అప్పటికే సంచిలో ఉన్న చిన్నారి ఏడుస్తుండటాన్ని గుర్తించిన వారు వెంటనే అంగన్‌వాడీ కార్యకర్తకు సమాచారం అందించారు. అంగన్‌వాడీ కేంద్రం ప్రాంగణంలో సంచిలో ఉంచి వదిలివేయడంతో నవజాత శిశువు అనాథగా మిగిలిన ఘటన శ్రీ సత్యసాయి జిల్లా తనకల్లు మండలం చీకటిమానిపల్లిలో శుక్రవారం వెలుగుచూసింది. సంచిలో నుంచి వినిపించిన పసికందు ఏడుపు గ్రామస్థుల హృదయాలను కలచివేసింది.

### తల్లి బంధం తెంచుకొని జీవితంలో ఓడిపోయి

కన్నబిడ్డకు తల్లి ఒడే ఆలనా పాలనా ...అలాంటిది
కళ్లు తెరిచిన కొద్దిసేపటికే ఆ చిన్నారికి అనుకోని పరిస్థితి ఎదురైంది. తల్లి ఒడిలో ఓలలాడాల్సిన ఓ నవజాత శిశువు తల్లి బంధం తెంచుకొని జీవితంలో ఓడిపోయింది. కానీ పేగు బంధం తెంచుకొని వెళ్ళిపోయిన తల్లి మాత్రం
ఏ కష్టానికి తలొగ్గి తన బిడ్డను వదిలేసిందో... తల రాత రాసిన ఆ బ్రహ్మకే ఎరుక. నవ మాసాలు మోసి, కన్న కలలను కల్లలు చేశావు .. ఏ బంధం నిన్ను కాదందో కానీ బిడ్డ బంధాన్ని కాలరాసావు ... పసికందును ఊపిరితో వదిలేసి నిట్టూర్పు మిగిలించావు.



### నవజాత శిశువు ఏడుపుతో వెలుగులోకి..

శుక్రవారం ఉదయం చీకటిమానిపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం పరిసరాల్లో గ్రామస్థులు వెళ్తుండగా సంచిలో నుంచి చిన్నారి ఏడుపు వినిపించింది. మొదట ఏదైనా జంతువు ఉండొచ్చని భావించిన వారు దగ్గరకు వెళ్లి పరిశీలించారు. సంచిలో నవజాత శిశువు ఉండటాన్ని చూసి ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. వెంటనే అంగన్‌వాడీ కార్యకర్త రెడ్డమ్మకు సమాచారం అందించారు. ఆమె హుటాహుటిన అక్కడికి చేరుకుని చిన్నారిని సురక్షితంగా బయటకు తీశారు.

### వైద్యుల పర్యవేక్షణలో శిశువుకు వైద్య సేవలు

విషయం తెలిసిన వెంటనే అంగన్‌వాడీ కార్యకర్త ఈ ఘటనను ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీదేవి దృష్టికి తీసుకెళ్లారు. అధికారుల సూచన మేరకు చిన్నారిని ఆలస్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చిన్నారికి ప్రాథమిక పరీక్షలతోపాటు ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. ప్రస్తుతం చిన్నారిని వైద్యుల పర్యవేక్షణలో ఉంచి అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నారు.

### అంగవైకల్యం ఉన్నట్లు గుర్తింపు

ఆసుపత్రిలో నిర్వహించిన ప్రాథమిక వైద్య పరీక్షల్లో చిన్నారికి శారీరక అంగవైకల్యం ఉన్నట్లు గుర్తించినట్లు వైద్యుడు డాక్టర్ లోకేశ్వర్‌రెడ్డి తెలిపారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. అవసరమైన వైద్య పరీక్షలు, చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించారు.

### ఎవరు వదిలివెళ్లారు?

పుట్టిన వెంటనే చిన్నారిని అంగన్‌వాడీ కేంద్రం వద్ద సంచిలో ఉంచి వదిలివెళ్లడానికి కారణమేంటన్నది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. చిన్నారికి అంగవైకల్యం ఉన్న కారణంగానే తల్లిదండ్రులు వదిలివెళ్లారా.. కుటుంబ పరిస్థితులే కారణమా అన్న కోణాల్లో పోలీసులు, మహిళా శిశు సంక్షేమశాఖ అధికారులు విచారణ చేపట్టినట్లు తెలిసింది.

### సీసీ కెమెరాలపై దృష్టి

చిన్నారిని అంగన్‌వాడీ కేంద్రం వద్ద ఎవరు తీసుకొచ్చి వదిలివెళ్లారన్నది.. పోలీసులు పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలిస్తున్నారు. ఘటన జరిగిన సమయానికి అంగన్‌వాడీ కేంద్రం పరిసరాల్లో సంచరించిన వ్యక్తుల వివరాలను సేకరించే పనిలో ఉన్నారు. చిన్నారిని అక్కడ వదిలివెళ్లిన వ్యక్తులను గుర్తించి పూర్తి వివరాలు వెలుగులోకి తీసుకురావాలని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### గ్రామంలో కలకలం

అంగన్‌వాడీ కేంద్రం వద్ద సంచిలో నవజాత శిశువు లభించడం చీకటిమానిపల్లి గ్రామంలో తీవ్ర చర్చనీయాంశమైంది. అప్పుడే పుట్టిన చిన్నారిని ఇలా వదిలివెళ్లడంపై గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనకు అసలు కారణం ఏమిటి చిన్నారిని ఎవరు వదిలివెళ్లారు అన్న విషయాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. ప్రస్తుతం చిన్నారి వైద్యుల పర్యవేక్షణలో ఉండటంతో పాటు, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. పూర్తి విలువరాలు తెలియాల్సింది.

# జనసేనలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**వీర మహిళల ఆధ్వర్యంలో ఆత్మీయ వేడుకలు.. చీరల పంపిణీ చేసిన బెక్కం జనార్ధన్**







**రాయికల్ మండలం ఆగస్టు28( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం వీర మహిళల ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ జగిత్యాల జిల్లా సీనియర్ నాయకులు బెక్కం జనార్ధన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వీర మహిళలు పార్టీ నాయకులు, కార్యకర్తలకు రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.రాఖీ పౌర్ణమి ప్రేమ, ఆత్మీయత, సోదరభావానికి ప్రతీక అని బెక్కం జనార్ధన్ అన్నారు. జనసేనలో వీర మహిళలు పార్టీ బలోపేతానికి, సేవా కార్యక్రమాలకు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. మహిళలకు గౌరవం, భద్రత కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా బెక్కం జనార్ధన్ ఆధ్వర్యంలో వీర మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా వీర మహిళలకు ఆత్మీయతతో చీరలు అందించడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. పార్టీ కార్యక్రమాల్లో మహిళల భాగస్వామ్యం మరింత పెరగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు బొమ్మిడి పావని, మాధ ప్రత్యూష, రజిని, విమల, సుజాత, గట్ల శ్రీకర్, గాజుల వినీత్, జైపాల్ రెడ్డి, బెక్కం ప్రవీణ్, కనికుంట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకి మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్ళు రాఖీలు కట్టి శుభాకాంక్షలు





**స్టేట్ ఇంచార్జ్ ఆగస్టు 28( రిపబ్లిక్ న్యూస్)**ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు మంత్రి సీతక్క గారిని, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్లను ఆశీర్వదించారు. వారు ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.రాఖీ పౌర్ణమి సోదరసోదరీమణుల మధ్య ఆత్మీయత, అనురాగం, అనుబంధానికి ప్రతీక అని మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు పేర్కొన్నారు. ఈ పవిత్రమైన బంధం ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు.



# మొరం వేయించి రోడ్డును ప్రజలకు ఇబ్బంది లేకుండా పరిష్కరించిన నేరడి గుంట సర్పంచ్ ఓగ్గు సాయి కిరణ్





**అందోల్ నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 28 ( రిపబ్లిక్ న్యూస్)**
చింతగారి కుంట రహదారిపై వర్షాల కారణంగా బురద పేరుకుపోయి, రైతులు మరియు గ్రామస్థులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం మా దృష్టికి వచ్చింది.ఈ సమస్యను మా దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి, రహదారిపై అవసరమైన మేరకు మొరం వేయించి తాత్కాలికంగా రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టడం జరిగింది.రైతులు తమ వ్యవసాయ పనులకు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేలా సమస్యను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించడం జరిగింది. గ్రామ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తాము.

# అందోల్ జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ చిట్టిబాబు ( సత్యనారాయణ) ఆధ్వర్యంలో మిఠాయి బాక్సులు పంపిణీ





**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి**
**ఆగస్టు 28 ( రిపబ్లిక్ న్యూస్ )**
అందోల్ జోగిపేట మున్సిపల్ 15 వ వార్డు మిఠాయి పంచడం జరిగిందిఆందోల్ మండల్ జోగిపేట్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ చిట్టిబాబు ఆధ్వర్యంలో 15వ వార్డులో ప్రతి ఇంటికి ఆడపడుచులకు మిఠాయి పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వీరేశం అడ్డు తదితరులు పాల్గొని ప్రతి ఇంటింటి మిఠాయి పంచడం జరిగింది ఆగస్టుఆడపడుచులకు రాఖీ పౌర్ణమి పండగ సందర్బంగా నా తరపున చిన్న చిరు కానుక పంపించడం జరిగింది 15 వ వార్డులో ఉన్న నా ఆడపడుచులు నా రక్త సంబంధికులు కాకపోయినా వారందరు నా తోబుట్టువులతో సమానం కాబట్టి ఈరోజు రాఖీ బంధన్ సందర్భంగా మీకు మీ కుటుంబ సభ్యులకు పండగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అలాగే అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో వున్నా ఆడపడుచులందరికి పేరు పేరున రక్షా బంధన్ పండగ శుభాకాంక్షలు

# ప్రజలు జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదు

## నియోజకవర్గ స్థాయిలోనే సమస్యల పరిష్కారం

**ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో పరిశీలించి 15 రోజుల్లో పరిష్కారానికి చర్యలు**

**అర్జీల పరిష్కారంపై ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తాం : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ముఖ్య ధ్యేయం : నందికొట్కూరు ఎమ్మెల్యే జి.జయసూర్య**





**నంద్యాల బ్యూరో, ఆగస్టు 28 (రిపబ్లిక్ న్యూస్).**

ప్రజా సమస్యలను ప్రజల వద్దకే వెళ్లి పరిష్కరించాలనే ఉద్దేశంతో, గౌరవ ముఖ్యమంత్రి గారి దిశానిర్దేశం మేరకు జిల్లాలో అమలు చేస్తున్న "వన్ మంత్ ఫోర్ విజిట్స్ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు నందికొట్కూరు నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారం వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తెలిపారు. వన్ మంత్ ఫోర్ విజిట్స్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నందికొట్కూరు నియోజకవర్గంలోని పాములపాడు, కొత్తపల్లి మండలాలకు సంబంధించి పాములపాడు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నందికొట్కూరు నియోజకవర్గం శ్రీశైలం జి.జయసూర్య, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనంజయ్, జిల్లా, మండల స్థాయి అధికారులతో కలిసి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి గారు ఇచ్చిన దిశా నిర్దేశాల మేరకు జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో నాలుగు నుంచి ఐదు వారాల పాటు మండల హెడ్‌క్వార్టర్లు లేదా నియోజకవర్గ హెడ్‌క్వార్టర్‌లో ప్రజా వినతులు స్వీకరించి, సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే విధంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆళ్లగడ్డ, శ్రీశైలం నియోజకవర్గాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. మొదటి నెలలో ఆళ్లగడ్డ నియోజకవర్గాన్ని పూర్తి చేయగా సుమారు 2,500 గ్రీవెన్స్ స్వీకరించినట్లు తెలిపారు. రెండో నెలలో శ్రీశైలం నియోజకవర్గంలో సుమారు 2,200 గ్రీవెన్స్ స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. మూడవ నియోజకవర్గంగా నందికొట్కూరులో పిజిఆర్ఎస్ ప్రారంభించామని, పాములపాడు, కొత్తపల్లి రెండు మండలాలను ఒక యూనిట్‌గా తీసుకుని నాలుగు వారాల్లో ప్రజా వినతుల స్వీకరణ, పరిష్కార ప్రక్రియను పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను అర్జిదారులు అందజేయాలని ప్రతి అర్జీని పరిశీలించేందుకు సుమారు 15 రోజుల సమయం కేటాయించి, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి అర్జీదారులతో స్వయంగా మాట్లాడి సమస్యను పరిశీలిస్తారని తెలిపారు. సమస్యకు తగిన పరిష్కార మార్గాన్ని చూపడం జరుగుతుందన్నారు. కొత్త పింఛన్ల కోసం అర్జీలు అందజేయవచ్చని, అయితే ప్రభుత్వం కొత్త పింఛన్ల మంజూరుకు సంబంధించిన ఆదేశాలు, మార్గదర్శకాలు జారీ చేసిన అనంతరం అర్హత ఆధారంగా పింఛన్లు మంజూరు చేస్తామని తెలిపారు. జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రజల వద్దకే జిల్లా యంత్రాంగం వచ్చి సమస్యలను స్వీకరిస్తున్నందున, ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు పాములపాడు, కొత్తపల్లి మండలాల అధికారులు, సిబ్బంది, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించేందుకు సహకరిస్తున్న గౌరవ ఎమ్మెల్యే గారికి జిల్లా యంత్రాంగం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**రెవెన్యూ, తాగునీరు, సాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి**

నందికొట్కూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ....ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలోనే తెలుసుకుని, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న వన్ మంత్ -వన్ కాన్స్టెన్సీ కార్యక్రమంలో భాగంగా కొత్తపల్లె, పాములపాడు ప్రాంతాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రతి శుక్రవారం గ్రీవెన్స్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా ఎమ్మెల్యేలు, అధికారులు ప్రజల వద్దకే వచ్చి అర్జీలు స్వీకరించడం, సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం ప్రభుత్వ పాలనలో ప్రత్యేకతగా తెలిపారు. గతంలో చేపట్టిన భూ రీ-సర్వే కారణంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. పారదర్శక విధానంలో నోటీసులు జారీ చేస్తూ రీ-సర్వే ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డాటెడ్ ల్యాండ్స్, ఇనాం భూములు, అసైన్డ్ భూములు, జాయింట్ ఖాతానంబర్లు తదితర సమస్యలను పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకుంటున్నారని పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీని ప్రక్రియను కూడా వేగవంతం చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే వేలాది ప్రజా వినతులను స్వీకరించి, వాటిని ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సమయపాలన పాటిస్తూ తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని అధికారులు కోరారు. కార్యక్రమానికి వచ్చిన ప్రతి అర్జీదారుడి సమస్యను స్వీకరించి, సంబంధిత శాఖల ద్వారా నిబంధనల మేరకు పరిశీలించి తగిన పరిష్కారం, న్యాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ తెలిపారు. ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా తమ ప్రాంతంలోనే అధికారులు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తున్నందున వన్ మంత్- వన్ కాన్స్టెన్సీ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా, డివిజన్, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజా వినతులను స్వీకరించారు.

# ప్రజా ఆస్తులు ప్రజల కోసమే!

## సెప్టెంబర్ 2 నుంచి నంద్యాలలో పోస్టుకార్డు ఉద్యమం

**- ఆర్ ఎ ఆర్ ఎస్ తాత్కాలిక కలెక్టరేట్‌ను తరలించాలి..**

**నూనెపల్లె మార్కెట్ యార్డు భూమి కేటాయింపును రద్దు చేయాలి**

**-అఖిలపక్ష ఐక్యవేదిక సమావేశంలో కీలక నిర్ణయం**



**నంద్యాల ఆగస్టు 28 (రిపబ్లిక్ న్యూస్) :**

నంద్యాల రాయలసీమ సాధన సమితి కార్యాలయంలో ఆగస్టు 27 గురువారం రాత్రి అఖిలపక్ష ఐక్యవేదిక సమావేశం నిర్వహించారు. ఐక్యవేదిక కన్వీనర్ ఏర్వ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఏర్పాటు చేసిన తాత్కాలిక కలెక్టరేట్ కార్యాలయాన్ని తక్షణమే తరలించడం, నూనెపల్లె మార్కెట్ యార్డులో తెలుగుదేశం పార్టీ కార్యాలయం కోసం కేటాయించిన రెండు ఎకరాల స్థలాన్ని రద్దు చేయడం వంటి రెండు ప్రధాన ప్రజా సమస్యలపై ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాలను సమీక్షించారు.

ఈ రెండు అంశాలపై ఇప్పటికే జిల్లా కలెక్టర్‌కు పి జి ఆర్ ఎస్ పిటిషన్ సమర్పించిన నేపథ్యంలో, ప్రభుత్వం నుంచి సానుకూల నిర్ణయం వచ్చేలా మరింత ప్రజా ఒత్తిడి తీసుకురావడానికి చేపట్టాల్సిన తదుపరి కార్యాచరణపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.

వ్యవసాయ పరిశోధనను పరిరక్షించడం, రైతులకు అవసరమైన మార్కెటింగ్ మౌలిక వసతులను కాపాడటం అనేవి కేవలం రైతులకు సంబంధించిన అంశాలు కావనీ.. ప్రజల ఆహార భద్రతకు సంబంధించిన కీలకమైన ప్రజా సమస్యలని సమావేశం అభిప్రాయపడింది.

**సెప్టెంబర్ 2 నుంచి పోస్టుకార్డు ఉద్యమం**

ప్రజా అభిప్రాయాన్ని నేరుగా ప్రభుత్వానికి తెలియజేసి, ఈ రెండు అంశాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకునేలా ప్రజా ఒత్తిడి పెంచాలని సమావేశం నిర్ణయించింది.

అందులో భాగంగా సెప్టెంబర్ 2, 2026 నుంచి నంద్యాల జిల్లావ్యాప్తంగా "ప్రజా అభిప్రాయ పోస్టుకార్డు" కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని అఖిలపక్ష ఐక్యవేదిక తీర్మానించింది. ఈ కార్యక్రమానికి తొలిదశగా సెప్టెంబర్ 2న నంద్యాల సాయిబాబా నగర్ సెంటర్ నుంచి శ్రీకారం చుట్టాలని నిర్ణయించారు. "ప్రజా ఆస్తులు ప్రజల ప్రయోజనాలకే.. రైతుల భవిష్యత్తు, ప్రజల ఆహార భద్రత కోసం ప్రజల గొంతు ప్రభుత్వానికి వినిపించాలి" అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఐక్యవేదిక నాయకులు తెలిపారు.

ఈ సమావేశంలో సీపీఐ ఏపీ రైతు సంఘం నాయకులు సోమన్న, సురేష్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్, అడ్వకేట్ శంకరయ్య, ఎస్ డి పి ఐ నాయకులు ఎజాస్ హుస్సేన్, మజీద్ ఖాన్, అక్తార్, క్రిస్టియన్ జేఏసీ నాయకులు జానయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మస్తాన్ , రైతు నాయకులు కృష్ణ మోహన్, రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యవర్గ సభ్యులు బొజ్జా దశరథరామిరెడ్డి, యర్రం శంకర్ రెడ్డి , రాఘవేంద్ర, ప్రొఫెసర్ శివరాం రెడ్డి , మోహన్ బాబు, మహేశ్వర్ రెడ్డి, హుస్సేన్, తదితరులు పాల్గొని తదుపరి కార్యాచరణపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.ప్రజల భాగస్వామ్యంతో ఈ రెండు ప్రజాహిత కార్యక్రమాలపై ప్రభుత్వంపై ప్రజాస్వామ్య పద్ధతిలో ఒత్తిడి పెంచి, సానుకూల నిర్ణయం సాధించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు తెలిపారు

## న్యాయవాదుల సంక్షేమ నిధి గ్రాంట్ ను పెంచాలని వినతి

**న్యాయశాఖ మంత్రి ఫరూక్ ను కలిసిన ఐఎల్‌ఏ ప్రతినిధులు**



**అమరావతి, ఆగస్టు28 (రిపబ్లిక్ న్యూస్) :**రాష్ట్రం లో న్యాయవాదుల సంక్షేమ నిధి గ్రాంట్ ను పెంచాలని న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు ఐఎల్‌ఏ ప్రతినిధులు వినతి పత్రం అందించారు. శుక్రవారం తాడేపల్లి లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ (ఐఎల్‌ఏ) ప్రతినిధుల బృందం మంత్రి ఫరూక్ ను కలిసి న్యాయవాదుల సంక్షేమం, రక్షణకు సంబంధించిన వివిధ అంశాలపై మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.వీలైనంత త్వరగా న్యాయవాదులకు రక్షణ చట్టం అమల్లోకి తీసుకురావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని ఐఎల్‌ఏ ప్రతినిధులు అభినందించారు. చిట్ ఫండ్ ఆక్ట్ 1982 క్రింద వివాదాలను పరిష్కరించే పనిని రాష్ట్ర ప్రభుత్వం నియమించే చిట్ రిజిస్ట్రార్/ఆర్బిట్రేటర్ లకు బదిలీ చేయాలని ఇటీవల నిర్ణయించడం జరిగిందని, ఈ ప్రక్రియతో క్షేత్రస్థాయిలో సంస్థాగతంగా వివిధ రకాల సమస్యలు ఉత్పన్నం అవుతాయని, ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని మునుపటి లాగే విధులను కాంపిటెంట్ సివిల్ కోర్టు నిర్వహించేలా చూడాలని మంత్రి ఫరూక్ ను కోరారు. అలాగే న్యాయవాదుల సంక్షేమ నిధి క్రింద రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్ రూ. 4 లక్షల నుండి 10 లక్షలకు పెంచాలని కోరారు. ఈ సందర్భంగా ఐఎల్‌ఏ ప్రతినిధులతో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ న్యాయ వ్యవస్థ పటిష్టతకు, న్యాయవాదుల సంక్షేమానికి, రక్షణ కోసం కూటమి ప్రభుత్వం అన్ని రకాల చర్యలను చేపడుతున్న విషయాన్ని విశదీకరించారు.మ్యాచిఁగ్ గ్రాంట్ ను రూ. 4 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంచే విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తానని ఐఎల్‌ఏ ప్రతినిధులకు న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో ఐఎల్‌ఏ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శాంత కుమార్, కోశాధికారి మొఘల్ కాలేషా బేగ్, రాజేష్ తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

**లక్ష్యానికి అనుగుణంగా నియోజకవర్గాల విజన్ ప్లాన్ అమలు చేయాలి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

**నంద్యాల బ్యూరో, ఆగస్టు 28 (రిపబ్లిక్ న్యూస్).**



రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందు వరుసలో ఉంచేందుకు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు నియోజకవర్గాల విజన్ ప్లాన్ అమలు చేయాలని

గౌ. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'పేదల సేవలో 2.0' మరియు స్టేట్ కాన్స్టిట్యూయెన్సీ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్స్, పి 4, పర్ఫామెన్స్ ఇండికేటర్స్ పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ కార్యక్రమాలపై శుక్రవారం క్యాంపు కార్యాలయం నుండి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు నంద్యాల జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, నందికొట్కూరు ఎమ్మెల్యే జి. జయసూర్య పాటు సంబంధిత జిల్లా అధికారులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ నియోజకవర్గం విజన్ ప్లాన్ రూపొందించుకొని పనిచేయడం దేశంలోనే ప్రథమంగా ఆంధ్రప్రదేశ్ లో అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరువ చేయడం లక్ష్యంగా అమలు చేస్తున్న కార్యక్రమాలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. జిల్లాలో కార్యక్రమాల అమలు తీరు, ప్రజలకు అందుతున్న సేవలు, క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యలపై అధికారులు వివరాలు అందించారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు సకాలంలో అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సేవలు చేరేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నియోజకవర్గాల అభివృద్ధిలో మరింత మెరుగైన పనితీరును కనబరచాలని, ఎన్నికైన ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, నాలెడ్జ్ పార్ట్నర్ లు, యంగ్ ప్రొఫెషనల్స్ మరియు విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని, ప్రతి నియోజకవర్గం అభివృద్ధి మరియు పనితీరులో ముందంజలో నిలిచే విధంగా ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు.

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో జాప్యం వద్దు

**అనంత అరణ్య, విబిజి రామ్‌జీ, జలధారజలహారతి పనులకు వేగం పెంచాలి**

**లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా**

**నంద్యాల బ్యూరో, ఆగస్టు 28 (రిపబ్లిక్ న్యూస్).**



జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేసి ప్రజలకు పూర్తి స్థాయిలో ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. అనంత అరణ్య ప్లాంటేషన్, విబిజి రామ్‌జీ లేబర్ మొబిలైజేషన్, జలధారజలహారతి పనుల పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. 55 పాఠశాలల్లో అనంత అరణ్య ప్లాంటేషన్ జిల్లాలోని 55 పాఠశాలల్లో అల్ట్రా హై-డెన్సిటీ ప్లాంటేషన్ విధానంలో మొక్కలు నాటేందుకు చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. మొత్తం 93.6 ఎకరాల్లో ప్లాంటేషన్ చేపట్టాల్సి ఉండగా, ఇప్పటివరకు 9 ఎకరాల్లో మాత్రమే పనులు పూర్తికావడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మిగిలిన ప్రాంతాల్లో పనులు చేపట్టేందుకు ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, ప్రత్యేక ప్రొఫార్మా ద్వారా వివరాలను సేకరించి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. 35 వేల మంది శ్రామికులు మొబిలైజేషన్ లక్ష్యం పూర్తి చేయాలనీ, విబిజి రామ్‌జీ కార్యక్రమంలో భాగంగా 35,000 మంది శ్రామికులు మొబిలైజేషన్ లక్ష్యానికి గాను ఇప్పటివరకు 25,000 మంది మాత్రమే సాధించినట్లు అధికారులు వివరించారు..28 మండలాల్లో పురోగతిని సమీక్షించిన కలెక్టర్, వెనుకబడిన మండలాల్లో కారణాలను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. రేపు లేదా ఎల్లుండిలోగా నిర్దేశిత 35 వేల లక్ష్యాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**జలధారజలహారతి పనులు వెంటనే గ్రౌండింగ్ చేయాలి**

జలధారజలహారతిపథకం కింద మంజూరైన పనులన్నింటినీ వెంటనే గ్రౌండింగ్ చేసి క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు.. మంజూరైన పనులు ప్రారంభ దశలోనే నిలిచిపోకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని స్పష్టం చేశారు..ప్రజలకు ప్రయోజనం చేకూర్చే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారుల మధ్య సమన్వయం, నిరంతర పర్యవేక్షణ, వేగవంతమైన చర్యలు కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి సూర్యనారాయణతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com